



కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

పుష్పాల రామదాసు గారి కీర్తనలు









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ప్రకటన.

ఈ గ్రంథము గవర్నమెంటు వారి రిజిస్టర్ కాపీరైట్టు ఆక్టుప్రకారము రిజిస్టరు చేయబడియున్నది కావున యితరులు ముద్రింపగూడదు.

పరమహంస స్వరూపులగు శ్రీమాన్, వేంకటాద్రిస్వాములవారి విశేష మహిమలుగల ప్రభావములు యిప్పుడు సుమారు 22 సంవత్సరములకుమున్ను జరిగిన సంగతులేగాని బహుకాలములకుమున్ను జరిగిన సంగతులుగావు ఈ గ్రంథము ఇదివరకు 2 పర్యాయములు ముద్రించి విక్రయమైపోయినది 3-వ పర్యాయమున్ను ముద్రించి స్వతసిద్ధముగాయున్నది. శ్రీమాన్, వేంకటాద్రి స్వాములవారిచారిత్రము పుస్తకం యొకటింటికి మిక్కిలి సులభక్రయము అణాలు (8) వంతున యివ్వబడును.

వీరి శిష్యులగు.

పుష్పాలరామదాసుగారి సంకీర్తనలు మొదటిభాగముఅచ్చువేసి స్వతసిద్ధముగాయున్నది మిక్కిలి సులభక్రయము పుస్తకంయొకటింటికి అణాలు (6) వంతున యివ్వబడును. రకంవొకటింటికి 10 పుస్తకములుతీయువారలకు 1 పుస్తకమున్ను 100 పుస్తకములు మొత్తముగాతీయువారికి 15 పుస్తకములున్ను కమీషన్ యివ్వబడును.

పుస్తకములు కావలయువారికి వి. పి. పోస్టుద్వారాగా బంపబడును.


వారివారిపైవిలాసములు వివరముగా వ్రాయవలయును.

గ్రంథనిర్వాహకుల పైవిలాసక్రమంబు

పుష్పాల.రామదాసు.

నెంబరు - 70, తైయప్ప మొదలివీధి, మద్రాసు.





శ్రీరామజయం.

ప్రకటన పత్రిక.

శిబిచ్చక్రవర్తిచారిత్రము నందలిగల విషయసూచిక.

సకలజీవకారుణ్యహృదయులగు మహానుభావులగుశిబిచ్చక్రవర్తి ౫౬ దేశపురాజు లెల్లరలకున్ను మిక్కిలి మేటిగా తొల్లి అయోధ్యాపురిని పరి పాలింపుచుండిరట యీశిబిచ్చక్రవర్తికి తోచినదేమనిన యీపుడమిను లెల్లరు లకున్నుమనముమేటిగాయుండడంబిదియొకగౌరవేముగాదు-కష్టపడి ౧౦౦యా గములుజేసినట్లయితె దేవలోకమున కేతెంచవచ్చును దేవేంద్రుడెక్కినసింహాస నంబుపై గూర్చుకొని ఆయింద్రలోకమును యేలవచ్చును ముప్పైమూడుకో ట్ల దేవతులు మనకులొగ్గి సేవలుసేయుదురు యిదిమిక్కిలి గౌరవమయని యోచించి ౯౯ యాగములుచేసి అయినది నూరవయాగము జేయుచుండగా త్రిలోకసంచారియగునారదులు శిబిచ్చక్రవర్తివద్దికేతెంచిరట. అప్పుడు-అయో ధ్యానగరంబుయేదిక్కుజూచినాగానిపచ్చనీపందిళ్లుమగడదోరణములుకాహ శభేరులుఘనవాద్యంబులుబిరుదుకొళ్లుమద- గజతురగంబులుగొప్పచామరాల్ గొడుగులుమొదలుగ భేరిదుందుభ్యలు బోరునమ్రోయగ దివిటిమత్తాబులుదిశ లువెలుగగా నదరగదిక్కులు నదుర్వేట్లతో నా- కాశమరయ నాకాశబాణ ముల్ చిత్రవిచిత్రనక్షత్రబాణముల్ కన్నుమేరకును కనబడుచుండెడి వెన్న

మద్ద బాణముల్ వేల్ వేలుగ విడుచుచు బురుసులు విధవిధములుగా పొదలా.
ణంబులు త్సదలనంటుచు బుసలుగొట్టుచు దిశలుబెదరగా మొగిశెను కోట్లకు
మెక్కు-వలగుచు-పొగగప్పెనుభూమండలమంతయు బ్రాహ్మణజనములు బా
రుదీరగా నారదులుజూచి సంతసించి శిబిశ్చక్రవర్తితో సంబాషించివారిఅభి
ప్రాయమును తెలుసుకొని తక్షణం యింద్రలోకమునకే తెంచి-దేవేంద్రాశిబి
శ్చక్రవర్తి జేయునట్టి నూరవయాగమును యేవిధముననైనా తాము భిన్నప
రచినట్లయితే నీకుభయములేదు భిన్నపరత్సనిపక్షమునకు యీ యింద్రపదవి
తమకు దక్కదని కలహముబెట్టి నారదులు యేతెంచిరట యీవార్తను దే
వేంద్రుండు విని బెదరుచు గుండెల్లదురుచు కాళ్లు చేతులుగడగడవణుకుచు మి
క్కిలి భీతిజెందిఅగ్నిహోత్రునిబిలిచి-కపోతమను పక్షిరూపమునునీవుయెత్తిశిబి
శ్చక్రవర్తివద్దికే తెంచిఅభయంబభయంబని-శరణుజెందుము అతనునిన్నాదరిం
చుపక్షిరాజను డేగరూపమును ధరియించి నేనునిన్నుతరుముకొనివచ్చినట్లుగా
వచ్చెదనుయేవిధముననైనావారు జేయుయాగమునుమనముభిన్నపరత్సవలయు
ననిమాట్లాడుకొని శిబిశ్చక్రవర్తి సముఖంబున అతిదీనభావముగా అభయం
బభయంబని శరణుజొచ్చిన పావురమును చేరదీసి భయపడకుమని అభయ
దానంబిచ్చి మిక్కిలి ఆదరింపుచుండగా దేవేంద్రుండు డేగరూపంబుదాల్చి
వచ్చి శిబిశ్చక్రవర్తినిజూచి (శేనాఃకపోతాః ఖాదయంతి।)యనినట్లుగా, నాకు
ఆహారమయ్యెడు పావురమిది నేనుమిక్కిలి ఆకలిచేవాడివచ్చి యున్నాను నా
యాకలిని దీర్చుమా! యీపావురమునన్నుత్సాలాశ్రమపరచినది నాపాలబడి
న పావురమిదిబక్షింత్సవలయును నాసొత్తు నాకిమ్మాయనియడుగగా నే ని
వ్వనేయివ్వననెనట నాకాహారమగుపావురమును యివ్వనే యివ్వ ననడము
యిదిరాజధర్మమా రాజపాడిగాదు యనిరాజుతో తగువు పెట్టుకున్నదట.
రాజుగూపావురముతప్ప మరియేదియడిగినాగాని యిప్పించెదనని వాక్దా
నంభివ్వాగా మంచిది నేను మాంసబక్షకుడనుగాన ఈపావురమును తుల నిడి
దీనెత్తునీ దేహమాంసమిప్పింత్సమనిన చక్రవర్తిమంచిదనిసమ్మతించిబాగతు
లయును సక్కడ పక్షినుంచి కరుకుగల కత్తులతో తనదేహమునందుగలమాం
సమంతయు గోరంతయును లేక కండంతుండముగా చెక్కులు చెక్కులుగా

కోసి ప్రాసునసిడిన అతిథీవులగు శిబిచ్చక్రవర్తిచారిత్రము బహుభక్తి రసము గా తోహరాలుగానున్ను కథను అనుసరించిన కీర్తనలుగానున్ను కందములు సీసములు సీసమాలికలు. చంపకములు మత్తేభములు మత్తకోకిలలు శార్దూలపద్యములుగానున్నచాలీలుగానున్ను బహుభక్తి రసముగా నమరియున్నది శ్రీహరికథా కాలక్షేప పరులకుత్సాలా అనుకూలము పండితపామర బాల వృద్ధులున్ను బాలికలుస్త్రీలున్ను యీపుణ్యకథను దీసి చదివి చూడఁబూడ మన స్సుకు యెంతోఆహ్లాదంబగును మిక్కిలి సులభక్రయము పుస్తకంబొకటింటికి అణాలు ౪ వంతున యివ్వబడును.

శ్రీచంద్రభాగా నదీతీరనివాసియగు శ్రీరాధారుక్మిణీ నాథుండగు శ్రీ పాండురంగవిఠల్ నాథునివిషయముగా మిక్కిలిభక్తిలి రసముగా శార్దూల వృత్తములుగా నమరియుండగల పుష్పాలరామప్రభు శతకం బొకటింటికి సులభక్రయము అణాలు ౨ వంతునయివ్వబడును.

పెండ్లిసమయంబున బాలికలు స్త్రీలు పాడుటకు పెండ్లికొడుకుపైన పెండ్లికూతురుపైన శృంగారంబైన యెగతాళిపాటలపుస్తకం బొకటింటికి అణా ౧ వంతున యివ్వబడును. యిదిగాక.

భక్తజనులకున్ను బాలురకున్న బాలికలకున్న స్త్రీలకున్న మిక్కిలి సులభశైలిగాపఠియించుటకు కందపద్యములు పుష్పాలరామస్తవంబనుపుస్త కంబొకటింటికి క్రయము అణా ౧ పైలు ౩ వంతున యివ్వబడును.

అఖండభక్తిజ్ఞాన సంపన్నురాలగు సక్కుబాయమ్మగారిచారిత్రముపం డిత పామర బాలవృద్ధులకున్న బాలురు బాలికలు స్త్రీలకున్ను మిక్కిలి సుల భశైలిగా శార్దూలవృత్తములుగా అతిమాధుర్యముగా భక్తిరసముగా నమ రియుండగల చారిత్రం బొకటింటికి మిక్కిలిసులభక్రయము అణాలు ౪ వం తున యివ్వబడును.

ఈఅయిదురకములున్న ౧౦ పుస్తకములుతీయువారలకు ౧ పుస్తకం కమీషన్ యివ్వబడును మొత్తముగా ౧౦౦ పుస్తకములు తీయువారలకు ౨౦ పుస్తకములు కమీషన్ యివ్వబడును.

గ్రంధనిర్వాహకుల పైవిలాసక్రమంబు,

పుష్పాల రామదాసు.

తైయప్పమొదలివీధి ౭౦ నెంబరు మద్రాసు.

శ్రీరామజయం.

విషయానుక్రమసూచిక.

విషయానుక్రమసూచిక.

సంపూర్ణం.

ప్రకటన.

ఇందువలన సమస్తమైన భక్తులకు తెలయచేయడం మేదియనిన.

పరమహంస స్వరూపులగు శ్రీమాన్ వేంకటాద్రి స్వాములవారున్ను వీరిశిష్యులగు పుష్పాలరామదాసుగారున్ను వీరుయిరువురులుఒ కటిగా చేర్చి ఎత్తిరకాబినెట్టుసైజు ఫుటగ్రాపు అతిక సులభక్రయము పఠము ౧ కి, అణాలు ౪. ౧౨ పఠములు మొత్తముగా కొనువార్లకు రూ ౨- ౮- ౦.

పుష్పాలరామదాసుగార్ని తనిగా కాబినెట్టుసైజు ఫుటగ్రాపుకావలయువార్లకు పఠము ఒకటింటికి అణాలు ౩. ౧౨పఠములు మొత్తమునాకొనువారికి రూ- ౨- ౨- ౦.

పుష్పాలరామదాసుగారు శ్రీహరికథ కాలక్షేపగోష్ఠి సహితముగా యెత్తియుండగల ౧౨—౧౦ ఇంచి సైజు మిక్కిలి భారీపఠము ఒకటింటికి క్రయం అణాలు ౧౨. మొత్తముగా ౧౨ పఠములు కోరువార్లకు రూ- ౯- ౦- ౦.

ఈ పఠములు వి. పి. పోస్టుద్వారాగా పంపబడును.

కావలివారి మైవిలాసములు వివరముగా వ్రాయకోరెదను.

శ్రీ జా. కృష్ణరాజు.

ఆర్ట్ టిన్టు ఫొటొగ్రాపు పలయపెరుమాళ్లువీధి ౬౩ నెం, మద్రాసు.

వెలసులభము. **ప్రకటనం.** ఫలమధికము.

శ్రీమాన్ - వేంకటాద్రిస్వాములవారి వైభవ విషయసూచిక.

☞ ఓ పరమభక్త శిరోమణులారా! యిందునగల సంగతులను పాలుమారక శ్రద్ధగా చదివి త్వరితముగా గ్రహించి తమతమ ప్రియులకున్ను దెలుపవేడెదను.

ఇందువలన భగవద్భక్తశిరోమణులందరికిని దెలియునదేమనఁగా మనిన కలియుగప్రహ్లాదులని ప్రపన్నగోష్ఠిచే-కొనియాడంబడిన మహానుభావులును శ్రీపరమహంస స్వరూపులునగు, శ్రీమాన్ - వేంకటాద్రి స్వాములవారి ప్రసిద్ధికెక్కిన పరమభక్తశిఖామణిచరిత్ర మత్యద్భుతంబుగాను మధురముగానుండును. మిక్కిలి అపార మహిమలుగల య్యాదివ్యచారిత్రమునున్ను దాసుడు కాలక్షేపము చేయుదును.

చెన్నపురంబున నున్న సకలరు పండిత పామర బాలవృద్ధులు వేంకటాద్రి స్వాముల వైభవంబులు యెరిగియుందురు. అయినను ఈ గ్రంథమును దీసి చదివి చూడ జూడ మనంబున కత్యాహ్లాద కరముగాయుండును.

శ్రీయఃపతియై, శ్రీవైకుంఠ నికేతనుండై, ఉభయవిభూతి నాయకుండై, పరమపదంబున [illegible] భూ, నీళా, సమేతుండై, నిత్యసూరులవలన సేవ్యమానుండగుయుండు శ్రీమన్నారాయణు [illegible], [illegible]ంతాంతరంగవిస్తులకును, పరమభాగవతో[illegible] [illegible] కచేయు [illegible] శ్రీపరమభక్తాగ్రగణ్యులగు పరమహంస శ్రీమాన్ వేంకటా[illegible] స్వాములని, ప్రపన్నగోష్ఠిచే వాసికెక్కిన [illegible] తిరువేంగడ రామానుజజీయ్యంగారి [illegible], పవిత్రంబగు [illegible] వైరాగ్య వైభవంబును, ఆ[illegible]ల్యంబును, అయిదారేండ్ల [illegible] కలుగుటయును [illegible] పరమభాగవతోత్తములగు, తూము, నరసిం[illegible] వారిచే తెలుపబడియు వారిచే తింబూర, గజ్జెలు, కరతాళంబులు, బడయుటయు, [illegible]దంబు, లబ్ధిమొనపి [illegible], ధ[illegible]చలంబున కేగుటయు, [illegible]రామభద్రుని, నేమనం[illegible], శ్రీరామకోటి, లిఖించుటయును, తత్పూర్వపరంబున గల, బ్రాహ్మణ, సమాజంబులకు, [illegible] [illegible]లు, [illegible]ర్చుటయు, [illegible]వల, అష్టాక్షరి విడిచి, [illegible]చీపగరంబు ప్రవేశించుటయు, గరుడో[illegible]త్సవ [illegible] కుతూహలులగుటయును, శివరపరాలూ[illegible]రుమాళ్లకు శ్రీపెరుంబూదూ[illegible]యార్లకు [illegible]పుష్ప కైంకర్య వనములు రెంటిని గలుగజేయుటయు, త[illegible]నంబున సత్ప[illegible] [illegible]టయు [illegible]షంబు భగవంతుని తులసీతీర్థంబులచే విమోచనంబగుటయు, శాశ్వత చందన కయింకర్యంబు జేయుటయును ఆచంద్రార్కముగా వేదపాఠశాలలుయుంచుటయు, దీప [illegible]ప్రకాశుల, దివ్యస్థళజీర్ణోద్ధారణ జేయుటయు తత్సన్నిధి ఆరాధనాదిక్రియలకు మామూరుయను గ్రామంబుదీసి విఢిపించుటయు, సామాన్యవి[illegible] [illegible]ప్రేరితంబై వేశ్యయొక తె వేంకటాద్రిస్వాములకడ కేగి వారిమనంబుశోధింప వారు నిరాకరించుటయు, యిలగలకాలము ప్రతిద్వాదశిని శ్రీవయిష్ణవులకు తదియారాధన జరుగునటుల జేయుటయు సాక్షాత్

సర్వేశ్వరుని శయ్యాగృహంబునకు చిక్కని పాలము నున్న పరిమళంబులుగల విడెము మొదలగుభోగ్యంబుల శాశ్వతంబుగా జరుగునటుల జేయుటయు, తదనంతరము, తిరుక్కచ్చినగరంబునందుంగల సకలదివ్యస్థల జీర్ణోద్ధారణంబులు సేయుటయు, పిమ్మట భక్తులరోజాకుపది రావ్యంబులు చేరునంతవరకును జలపానాదులు చేయక వైరాగ్యంబు జేయుటయు, శ్రీదేవరాజస్వాములకు దివ్యరత్న మయంబగు వైరముడి జేయించుటయు, ఉభయనాచ్చిమార్లకు నవరత్నకిరీటములు రెంటిని సమర్పించుటయు కాంచీనగరంబు నుంగల దివ్యదేశంబులజీర్ణోద్ధారణ జేయించుటయు హస్తిగిరీశుని అనుమతంబున సమాశ్రయణసంపన్నులగుటయు నారేయి పన్నగశయనుడు పరిశుద్ధయోగులు పదియాళ్వారులచేపాడబడిన పావనమూర్తులైన శ్రీరంగనాథుడు, స్వప్నసాక్షాత్కారుడై పాండ్డియన్ కొండెయను దివ్యకిరీటము జేయుమని నియమించుటయు, సదరు కిరీట మొత్తద్బ్య నాస్వామికి సరిజాడబోవ మార్గంబున లాల్గుడియూరిని చాలరేత్రిలో చోరోపద్రవంబు గ్గంటయు తత్సమయంబున శ్రీరంగనాథుడు జమీను దారుల పగిదినే తెంచి చోరుల యుపద్రవము బాపుటయు ఇదిగాక మార్గమధ్యంబున క్షుత్పిపాసులచే భక్తులుశ్రమబడుట జూచి సర్వేశ్వరుండు అగ్రహారంబొకటి కల్పించి తద్భక్తులకు నన్నభిక్షనొసంగుటయు సర్వేశరణ్యుని సన్నిధిని జేరి భగవంతుని శిరంబున మొత్తచ్చునిడ నది సరిపడియుండ సకలముసంతోషించుటయు ఆవల చెన్నపురంబునకుంజేరి తత్కైంకర్య పూర్తికై తిరుగుటయు పాండియన్ కొండెయను తత్ కైంకర్యంబునందుంబూనిజేయుతతి మరకతంబుతిక్కన వైభవంబున, నామరకతమును కంసాలవాడు మోసబుచ్చుటయు తత్క్షణమే భగవంతుడు భక్తుని కరుకజేయించుటయు, యాకిరీటంబు పనులుదీర్చియతివైభవంబుగా పురప్రదక్షిణంబుజేయించుటయు మధూకరంబునకుం వెళ్ళి బ్రహ్మరాక్షసిం ద్రోలుటయు, దినకట్టనిర్ణయద్రవ్యంబు దొరకమిచే భక్తులుయొంపయుండు దిరుగులాడ శ్రీరంగేశుడు అప్పాస్వామిరాజు అను మహాత్మునివలెవచ్చి గొడుగుబట్టుటయు, యాదిననిబంధన పైకము-పూర్తియానంతవరకు వెంబడించి తిరుగుటయు, కిరీటంబు పూరేగించుటయు సహజనులతోడంగూడి, శ్రీరంగక్షేత్రంబునకుంజేరి యనంతవిభవంబులతోడ శ్రీరంగనాథునికి కిరీటంబుసమర్పించి కుతూహలులగుటయు, పిమ్మట నుభయనాచ్చిమార్లకు నవరత్నకిరీటములు రెంటినిజేసి నూరేగించి సమర్పించి సంతోషించుటయు ఉత్తరపినాకి వొడ్డున నుండెడు నెల్లూరి శ్రీరంగనాయకులవారిసన్నిధిని జీర్ణోద్ధారణంబుజేయించుటయు, తిరువహిందెయను, దివ్యస్థలజీర్ణోద్ధారణంబు జేయించియు, మహాబలిపురసన్నిధి ఖిలంబులుం జక్కజేయుటయు, పెరియప్పెరుమాళ్లగు శ్రీరంగధామునకు యెనుబదివేలకు యార్జించి ద్రవ్యము మంచి పచ్చలు రవలు రత్నంబులు పొగుజేసి మకరకంఠిని పూర్తిజేయుతరి జరిగిన యాశ్చర్యంబులుంగొన్నియు తమశిష్యశిరోమణియను మహాత్ములౌ మాంబళ నివాసియగు పయిడిగంట ఆదినారాయణదాసుగారికి అతిప్రీతితో తన దేవతార్చన నొసంగుటయు మకరకంఠియను తద్దివ్యాభరణము శ్రీరంగనాథునికి సులగ్నం

బున సమర్పించి సేవించి భక్తులు యథాసం నిధ్ధి నిమునింగి జేయుటయు శ్రీతారాంబయిరాగి వృత్తాంతంబును యీమహాత్ములు శ్రీరంగేశునకు శాశ్వతంబుగ తిరుమాల్ వస యాతిర సంబులు నారగించుటకై ౫౪ వేలరూపాయిలుకు తిరుపళ్ళాగుకై యనుగ్రామంబు విక్ర యమునకుడీసి విడిపించుటయూ. యెంత గాలి, వానల కష్టములు, నైదినుపెంచక తిరిగి. తిరిగి ధనమార్జించి దవ్వమొదలుగా యనేకలక్షల రొక్కంబులు పోగుజేయుటయూ అపార కైంకర్యములును కాయము-నాయువు కడలకమునుపే ఈమహాత్ములు దివ్యదేశ యాత్రాగమనంబును తదనంతరము, తిరుమాలిరుంశోలై జీర్ణోద్ధారణంబు జేయించుట యూ, వైరాగ్యశీలులై యతియాశ్రమం బాశ్రయించుటయూ లోకమాతయగు శ్రీరంగ నాయకమ్మకు రాజముడి జేసి సమర్పించుటయూ ఇంకను గొన్ని శాశ్వత కైంకర్యంబులుం జేయుటయు, వీరికి శ్రీరంగనాయకులు సత్కారవణసాదంబిప్పించమని సన్నిధి యధికారు లకు నియమించుటయూ తత్ప్రసాదమిప్పించక నిద్ర జెందిన బ్రాహ్మణుండు భగవంతుని చేబడి నశ్రమయ్యును, తదనంతరము శ్రీరంగనాయకి భక్తులకు స్వప్న సాక్షాత్కారంబై రాజ ముడి జేయుమనుటయూ భక్తులు తద్వృత్తాంతంబు నచ్చటి యధికారాదులకు దెలుక జేసి యాచించి ఒప్పుచ్చు జేయించుటయూ అట్టిసమయంబున గోకుల బృందావనంబున నుండి రంగాచార్యులు రాధాకృష్ణులు శ్రీరంగనాథుని సేవార్థులై యేతెంచుటయూ భక్తులు ఈకైంకర్య వృత్తాంతమును శ్రీమాన్ రంగాచార్యులసన్నిధని నెఱుకజేసి ఒప్ప చ్చు ఇప్పించి కైంకర్యంబు పూర్తిజేయుమని ప్రార్థించుటయూ రంగాచార్యులవారు ధ న్యోస్మీయని అంగీకరించి రాధాకృష్ణులచేతి కిప్పించుటయూ అఖిలాండనాయకుండగు కళ్యళగరు భక్తులస్వప్నంబున నేతెంచి విమానకైంకర్యంబొప్పుకొనుమనుటయూ భక్తులు భగవదాజ్ఞానుసారముగ తత్కైంకర్యంబు నెరవేర్చి శ్రీరంగస్థళంబునుండేరి సన్యాసింపంగోరి తంబూర గజ్జెలు కరతాళాములను తమప్రియశిష్యులగు దేవేంద్రపురం నారా యణదాసుచేతికిప్పించి మన దాసగోష్ఠులందరున్ను భగవద్గుణానుభవంబు చేయు చుండుండని నియమించి తాము శ్రీమాన్, శ్రీరఙ్గనారాయణ జియ్యంగారి సన్నిధిని జేరి సన్యసించి శ్రీతిరువేంకట రామానుజ జియ్యరను దివ్య తిరునామంబు వహయుంటయూ లోకమాతయగు శ్రీరంగనాయకమ్మకు ఆచంద్రార్క పర్యంతము సత్కారవణ ప్రసాదంబు నారగించునటుల ఏర్పాటు చేయుటయు పిదప కొన్ని దినంబులకు దేహజాడ్యంబొందను టయు రాజముడి నిమిత్తమై ఆరయ్యన్నచే పురోహిత్రవాసి బృందావనంబునకుం బంపుటయూ తత్పురోహితచేకొని అచ్చటివారలు కైంకర్యముపూర్తిజేయించి రాజముడిని బృందావ నంబున వూరేగించి బంపుటయూ షోడశోపచారంబులుజేసి వచ్చినరాజముడిని లోక మాతయ శ్రీరంగనాయకమ్మకు శుభలగ్నంబున ధరియించి సేవించి యానందాబ్ధి నిమునింగి దేలు టయూ భక్తులు శ్రీరంగస్థలనివాసులై శ్రీరంగనాథుని శయ్యాగృహంబునకు పరిమళంబు లుగల చందనము భక్తిభరితముచేదీసి భగవంతునికి సమర్పించుటయూ ఈమహాత్ములకు వర

మదళ, ప్రొ ప్తంబగుటయు తమ నిర్యాణ కాలమును అణ్ణా మొదలగువారి కెఱుక జేసి తన్ను కనిపెట్టి యుండుమనుటయు పరమపదప్రాప్తి ప్రభావమును ధాతుసంవత్సర కుంభ మాస బహుళ షష్ఠమీ సోమవాసరంబున నర్ధరాత్రంబున శ్రీరంగనాథుండా సమయంబున నారగించిన సత్వరవణసారంబు ననుప అపి నారగించి శిష్యులంబ శిరః కపాలంబు భేదించి యర్చిరాది మార్గగాముండై తిరునామలంకరించె చరమవిగ్రహంబును సన్నిధి మర్యాద లచే శ్రీయాళవందార్ పడిత్తురైయను భూమిని తిరుప్పళ్లిజేస్పుటయు తిరువధ్యయన యుత్సవమై దివంబు మగల శ్రీతిరువేంకట రామానుజ జియ్యంగారి దివ్యావతార చరిత్రం బును చదివి జూచిజూచి మనంబున కత్యాహ్లాదకరముగా యుండును.

ఇదిగాక నానాదిక్కుదిక్కులలో యుండగల ఘన సిపాయిలున్ను యితరదే శసంచారులగు అఖిలభక్తజనులున్ను యింతో ఆహ్లాదముగా, పుష్పాలరామదాసుగారిచే శ్రీరాధారుక్మిణీనాథుండగు శ్రీచంద్రభాగానదీ తీరనివాసి యగు తొల్లి యుఖండ భక్తి జ్ఞానసంపన్నులగు యనేక భక్తకోట్లనుగ్రోచిన శ్రీపాండురంగ విఠల్ నాథుని విషయము గా పరిపరి విధములుగా నతిమృదుమధురమైన జావళివర్ణమట్టుకీర్తనలు ఇంగ్లీసుబవర్ణమ ట్టుకీర్తనలు శ్రీరాముల విషయమైన సంకీర్తనలు శ్రీరంగనాయకుల విషయమైన సంకీర్త నలు శ్రీకృష్ణపరమాత్ముని లీలావిషయమైన సంకీర్తనలు నాయకీనాయకాభావ సంకీర్తన లు మిక్కిలి మాధుర్యమైన శార్దూలవృత్తములు చంపకములు మత్తేభములు మత్తకోకి లలు పరిపరివిధములుగా నతిమృదుమధురముగాను మిక్కిలి భక్తిరసమైన సంకీర్తనలకు ముందు నొక్కొక్క పద్యముచొప్పున విశేషముగా వ్రాయబడి యున్నది ఈ ప్రకటన యందు మిక్కిలి బాహుళ్యముగా సంగతులు వ్రాయుటకు వీలుగానందున అతి సంగ్రహముగా వ్రాయబడినది. యిదిగాక పరమహంస స్వరూపులగు శ్రీమాన్, వేంకటాద్రిస్వాములవారి విశేష మహిమలుగల ప్రభావములు యిప్పుడు సుమారు 22 సంవత్సరములకుమున్ను జరిగిన సంగతులేగాని పూర్వకాలములకుమున్న జరిగిన సంగతు లుగాని ఆ గ్రంధము ఇదివరకు 2 పర్యాయములు ముద్రించి విక్రయమైపోయినది 3-వ పర్యాయము ముద్రించి స్వతస్సిద్ధముగా యున్నది. శ్రీమాన్, వేంకటాద్రి స్వాముల వారిచారిత్రము పుస్తకం బొకటింటికి మిక్కిలి సులభక్రయము అణాలు (8) వంతున యివ్వబడును.

పుష్పాలరామదాసుగారి సంకీర్తనలు మొదటిభాగముఅచ్చువేసి స్వతస్సిద్ధముగా యున్నది మిక్కిలి సులభక్రయము పుస్తకంబొకటింటికి అణాలు (6) వంతున యివ్వ బడును. రకంవొకటింటికి 10 పుస్తకములు తీయువారలకు 1 పుస్తకమున్ను 100 పుస్తకములు మొత్తముగా తీయువారికి 15 పుస్తకములున్ను కమీషన్ యివ్వబడును.


పుస్తకములు కావలయువారికి వి. పి. పోస్టుద్వారాగా బంపబడును.

వారివారి పైవిలాసములు వివరముగా వ్రాయవలయును.

గ్రంధనిర్వాహకుల పైవిలాసక్రమంబు

పుష్పాల రామదాసు.

నెంబరు - 70, తైయప్ప మొదలివీధి, మద్రాసు.



[illegible]

[illegible]

బి... - రామదాసు స

సీసము

1. శ్రీలకు నెళవగు చెన్నపురంబున నివసించు వారలు సీతపరులు
2. గ్రంథనిర్వాహకులు - గజరక్షకులగు గో...పురులగు నార్యుల-కతికప్రియులు
3. గాజుల బలిజలు ఘనపైడిపాలను గోత్రజాలగు గురు మనుసుగాను
4. పుష్పాల వారని ప్రజమిపై నమయుంచు పేరు వహించుకు పేర్మితోడ
5. వైష్ణవమతమున వర్ధిల్లుచుందురు ఆంధ్రలోకాల సద్గుణులైన
6. నరుసు వీరాస్వామి నాయుడనంబగు సత్సుతునికి గౌరమ్మయామెయొబత్ని
7. యాదంపతులకును పైడన్న కాన్పున రామదాసుడుబుట్టె రాముదయను
8. శాలివాహ శకంబు సరియగు పనునేమునూరుల యేబది యొనిమిదన్న
9. హేమలంబివత్స్ర మాశ్వయుజంబున తేదిలిపిని రెండు తెలియగాను

10. పరిధావి ద్వాదశి చక్రనా పుష్యమి నక్షత్రాన బహు జనులు మెచ్చ
11. లగ్నంబు తులయు విలక్షణంబుగ శుక్ర వాసరంబున నితడు జన్మబుట్టె
12. బాల్యంబునుండియు పన్నగనాథునియందు భక్తి జనించెను బాగుగాను
13. వరగుణ శీలుడు వానమామల జియ్య రాచార్యుడాయెదా సమరగాను
14. భక్తి వైరాగ్యముల్ లెస్సగబోధించు వెంకటాద్రిస్వామి వేదవేత్త
15. పరమహంసుడు చాల పరమ భాగవతుండు కారణగురుడాయె కరుణతోడ
16. నాగురు నాథుని యాజ్ఞను వర్తించి గురుప్రసాదంబున గురుడుగాను
17. గుమ్మడివ భక్తులు కదుమట కరువాని గజిబిసైనట్టియా కథలుంగృతులు
18. రచియించి ప్రజలను రాగవిముక్తుల జేయనుద్యోగించె చెల్వొమెరయ
19. వేంకటాద్రిస్వామి వేద్యుని చరితంబు కృష్ణాదుల నుతించు-కీర్తనలును ..
20 పుష్పాలరాముల పుణ్యోత్సవంబును పెళ్లిపాటలుజెప్పె పేర్మితోడ
21. శబిచక్రవర్తిగధ చెప్పెనుతోహారాలు కీర్తనల్ పద్యముల్ భక్తితోడ
22. కాలక్షేపముజేయు ఘనుల మనస్సు కా సంచంబుగిల్లను శాంతితోడ
23. ఇదివరకీకథ యిలలోజూడగలేదు యాశ్చర్యకృపచే యా దేశ్చమిగుల
24. సక్కుబాయి చరిత్రశాస్త్రములుగాను సంక్షేపంబుగజెప్పె సర్వుల్ మెచ్చ
25. నీదానుకృపలన్ని యిలనెల్లచోట్లను వ్యాపింప దినపేరు పన్నెకెక్క
26. పుణ్యదేశములందు పూనికైంకర్యముల్ బాగుగాజేసెను ప్రజలుమెచ్చ
27. సద్భక్తస్వరూపముల్ యాండాళ్లు మరిపెరి యాళ్వారులనుసల్పె నాలయముల
28. భక్తకోటులు రామ భజనజేయుచు గుమిగూడియుండిన దాసకూటమును
29. భక్తశిరోమణి భవ్యపరాంకుశ దాసుల ముందట దాసప్రీతి
30. నాగురువర వేంకటాద్రిస్వాములు వీరి యందుపూర్ణానుగ్రహంబుబెట్టి
31. గజ్జెలు తాళముల్ ఘనతంబురుప్రసన్న వేంకటేశులయెదుట వేడుకలర
32. వేంకటాద్రిస్వామి వేమరుమంగళా శాసనంబులతోనీ దాసుజూచి
33 రహించు పుష్పాల రామదాసా కొను మనియిచ్చె చిత్రమా నంద మలర
34. లిగ చెన్న పురియందు దావినిగొని దాసులు భక్తులు ధాత్రిజనులు
35. ముదమొందహరికథల్ మొనసిజేయుచుకీర్తి జగతిలోగాంచెనుచాలగాను
36. యీదాసుపుణ్యంబు లేమనివర్ణింతు నటువింత వినుటకు నద్భుతంబు
37. ప్రభవాదు లరువది శుభవత్సరములలో యిరువదైదవదన ధరణి వెలయు
38. ఖరవత్సరంబున వరము ముత్తూ డోకందు సిద్ధరూపుండువి శిష్టదరయ
39. సప్తమా సిద్ధులు నరచేతి యాశిరిక యశజాల్లునట్టి యా య్యందుధీరు
40. నాజానుబాహుండు నతి సుందరాంగుండు పీతాంబరధరుండు ప్రియవానుకుండు
41. శిఖయున్నగడ్డంబు చెలగ మేలిమియైన బంగారుమైకాంతి బరగువాడు

42. పట్టెనామంబులు పండ్రెండును ధరించి తులసీ మాలికలతో వెలయు సిద్ధ
43. పురుషుండు గుడిలోనె పుసరాగ నీదాసు డపుడొక కార్యార్థ మచటికేగి
44. సాయంక్రమమప్పుడు శాంతివృత్తియును బహు భక్తివైరాగ్యసంపన్నుడయిన
45. వేంకటాద్రిస్వామి పేర్మినిచరితంబు నీదాసు చదువవీక్షించితాను
46. భక్తుడితండని బాగుగామదినెంచి చెంతకేతెంచి యా శిష్యుచేతి
47. పాత్రంబు వశిగదా బూనిగ్రంథాని చూచి చదివియానందించి చాలమెచ్చి
48. వేంకటాద్రిస్వామి వేసత్తుసి పటము కండ్లకొత్తుక బహు కనికరమున
49. వైష్ణవభక్తుండవు పరగుణకరుండు నీవొటచేసిట నిలిచి నాప
50. యనికొంతసేపు మాటలు నాడిసిద్ధుండు రియమునసితనిమో రామదాస
51. నాప్రాయమేముండు నయగుణనీవగు వయసు నాకెరిగింపు వాస్తవముగ
52. యని సిద్ధుపడుగంగ విని మోనమందుచు జన్మ వత్సరమును జ్ఞప్తిజేసి
53. దాసుండు తన కాయము తగనేబదియుసైదు యాయెనుతమదాయువాయనెంత
54. యనియనుగ సిద్ధుండు యానందభరితుడై దాసునీక్షించి యో ధన్యయనుచు
55. నుడివెముప్పది యదు నూరులు మరినేబదెదేండ్లువారాయము వాయె నిపుడు
56. అని చెప్పగావిని యత్యద్భుతింబంది సిద్ధుని కరముల చేత బట్టి
57. చూచగా నవియున్న జాడ గన్పట్టిన దానుడు దేహంబు దాను మఱచి
58. యోరేది యునికేల యుపయుక్తభాషేది యనిసిద్ధునడుగగా ననియెనతడు
59. ఈపూరు నాపూరు నీదాన లాభాష లనసేల భాషలు నన్నిమాకు
60. చదువను వ్రాయను సరసంబు గనుమాటలాడను భూమియు నంతరిక్ష
61. ములయందు రాకపోకలు చేయుచుందుము ఇప్పుడీ పత్తన మింపుగాను
62. జూచిపోదామని సుజన సమాజపు వారితో నేతెంచినార మిటకు
63. వచ్చినందుకు భక్తవరజన రక్ష మా నిన్నుజూచితిని నా కన్నులార
64. నిటవచ్చిప్రొద్దాయె నిక నేగవలె నాదు రాకకై మావారు జోకతోడ
65. మంద్రోను నిలిపిన మైదానమందున నందురు నేగెద నుందు మీవు
66. యని చెప్పగా దాసు డతిదుఃఖమును జెంది కాళ్లపైబడి భక్తి కరము మోడ్చి
67. నన్ను మీవెంబడిన యగుణ కొనిపొమ్ము టంచువేడిన దాసు నార్తిజూచి
68. సిద్ధుండు నవ్వుచు చింతించి యొకకొంత సంసారిమాతోడ జనగరాదు
69. సంగ విముక్తులు సాధుసజ్జనములు మావెంటరావగు మాటి కిలను
70. యనిజెప్పగా దాసు వినిమిముజూచుట మరిమెన్నడో యన మాన్యుడపుడు
71. సమ్మీలనయనుడై క్షణముండి యిద్దాము నీక్షించి వినుగుని యిట్టులనియె
72. నికకొంత కాలంబు నపుమననిద్దరు గూడుప మీలాగు కూర్మితోడ
73. యనిదాసుతనచేతు లనుయూపదీపుక చపుచుంప సీహాస చాలమదిని

74. చింత నొందుచు వెంట చేర జనంగను గొంతిదూరంబున గాపికుండు
75. మాయమైపోయెను మరి నరాన్వయ్యే మను గేదియుం బలేను మహిమమిగు ,
76. పతితుండు వీడలి పామరుండును మహా సంసార బద్ధుండు జడమతి యని
77. దలచి నన్నాత్రియోగ జలధి మగునని జేసి బోయెను వాపురుష పుంగవుండు
78. మేధాంత వేదాంత బోధాంత నిలయుండు యోగయోగాంగ సంయుక్తుడు
79. సిద్ధసం యమినాథ సిద్ధించియును పూర్వ పాపంబు వేరునే ర్పరచె నిప్పుడు
80. క మెరుపుతీగ యనంగ మరుగాయెనా పుణ్య తను గైడబాసి నిద్దరనుండి
81. కన్నదేహత్యాగ కరము మేలగునంచు పానాన్న నిద్రలు మాని పూని
82. త్యాగోన్ముఖుండయి తిరబడి పొగ్గుచు మాటిమాటికి తనువు మరచి మరచి
83. ముని వియోగమునకై మూర్ఛిల్లి పడునేను దినములు దుఃఖింప దిశలనుండి
84. బంధులాప్తులు మిత్ర భక్తజనంబులు పలువిధంబుల దన్న బ్రస్తుతింప
85. తెలివొంది చెప్పగా దివ్య ప్రభావంబు న్యూనము పేపర్లలో వ్రాసికొంటి
86. గాన సిద్ధులజాడ కను పుణ్యమని యార్యులందురీ యువని నతిశయముగ
87. పుణ్యాత్ముడగుటచే పుడమి నీ దాసుండు సిద్ధపురుషుని గాంచె స్థిరయశముగ.

గీ॥ మనుజుడై బుట్టినందుకు మహిని మిగుల ।
నిటగదా సార్థకంబగు నింపు మీర ।
నింత కధికంబు తనమది నిండి రేను ।
పూర్ణ రూపంబు గనుగొంట పుణ్యమరయ ॥





శ్రీమ తేరామానుజాయనమః

శ్రీమాన్ - కుత్తనూరు- చిన్నసామిశాస్త్రిలువారొసంగిన

—* (అంగీకృతి.) *—

శ్రీమదఖిల వేదవేదాంగ ప్రతిపాదకత్వ సర్వాంతర్యామిత్వ సర్వస్వామిత్వ సర్వాధిష్ఠాతృత్వ సర్వస్మాత్ పరత్వ సర్వేశ్వరేశ్వరత్వ వత్సలత్వ సుశీలత్వాది సకలకల్యాణగుణసంపూర్ణ శ్రీరామభద్ర చరణాంభోజ భృంగరాజేన శ్రీనిఖిలలోకాచార్య సురాచార్య తనుజభరద్వాజగోత్ర కలశరత్నాకర సుధాకర శ్రీకృష్ణయపౌత్రేణ శేషయ్యతపోలబ్ధ సుపుత్రేణ శ్రీగంగాభవాన్యంబాగర్భ శుక్తిముక్తాఫలేన సంస్కృత ద్రవిడ విద్యా సంపూర్ణేన మహాకవినా కుత్తనూరు-చిన్నసామిశాస్త్రిణా రచిత మకుతోభయ మిదం శ్లోకత్రయమ్.

శ్లో॥ శేషత్వ హరివాసత్వ సద్బలత్వాది హిద్గుణైః।
వేంకటాద్రిత్వ మన్వర్థ మాసీద్యస్యవిరాగినః॥

శ్లో॥ తస్యకైంకర్యశీలస్య కృపయాలబ్ధవాగ్బలః।
కృత్వాంధ్రభాషయాతస్య చరితద్విపదాన్వయం॥

శ్లో॥ శ్రీరామచరణాంభోజ భక్త్యాసత్కీర్తనానిచ।
నిష్పాపచిత్తోపుష్పాల రామదాసోవిరాజతే॥

రాయపురము - బో - సుదర్శనదాసులవారొసంగిన

—* (అంగీకృతి) *—

శ్రీమజ్జగద్విలాసమాన చెన్నపట్టణాంతర్గత రాయపురవాస శ్రీమద్భగవద్భాగవతోత్తుంగ కథాప్రసంగ సంగ శాంత రంగ జగత్పవిత్రీకరణ శ్రీమద్రామాయణ శ్రోతృజన హృద్యానవద్య గానరూప శ్రీమద్రామాయణ కీర్తనారచన ధైర్యౌదార్యగాంభీర్య స్థైర్యాది సకల సద్గుణ సంచయపాత్ర పైడిపాలగోత్ర గౌరీపుత్ర కులపవిత్ర భక్తవశీకృత రామమూర్తి నిర్మలకీర్తి భాస మూర్తిదాస సుపుత్ర వీరేశ్వర విధేయ సుదర్శన నామధేయ దత్తాంగీకరణ సుపద ద్విపద

శ్రీలలరార గౌరీపుత్రకులము - మేలిమిగా చని మేదినిలోన* ధనపైడిపాలగోత్రమునజనించి-యిగవొందగీర్తి వహించినయుమంచి * కరుణవీరాస్వామి గౌరమాంబలకు-వరపుత్రుడై బుట్టి వాంఛతోడుతను *రమణతిర్వేంగడ రామానుజముని - విమలపదాబ్జములెప్పుడుగొల్చి* అలవారిసత్కృప ననువుగబడసి - కలకాలమునుహరి కైంకర్యమరసి * కలినినికాల భక్తాగ్రుడై మించి-వలనొప్పహరిగుణ వర్ణనసేయనెంచి* సంగీత సాహిత్యములం దించుకైన - కించిత్తశక్తిలేనైనను * శ్రీరామునిజాయమాన కటాక్షసంపత్తిజేసి-ధీయుతుల్ పండితుల్ దివ్యసంగీత*చతురులు మదిమెచ్చ సద్భక్తవరులు-ఇతులొనర్చ హరిమనోల్లాసమంద* కీర్తనాఫణితిగా కేవలభక్తి-పూర్తిగా నొనరించె పుష్పాలరామ * దాసాఖ్యుడిది రవి తారక చంద్ర - భాసమానంబయి ప్రబలునుగాత॥

రాయవేలూరు - వేంకటకృష్ణదాసులవారొసంగిన

—* (అంగీకృతి) *—

శ్రీమజ్జగత్ప్రభు మార్తాండపావన వంశపయః పయోనిధి చంద్ర పాలిత బ్రహ్మాదిదిక్పాల సురేంద్రదీన కరుణాసముద్ర శ్రీజానకీరామభద్ర

వరపుత్రసుచరిత్ర సాధువిద్వజ్జనమిత్ర సత్యజ్ఞానవాత్సల్యాదిగుణసాంద్ర శ్రీకృష్ణరామానుజ యోగీంద్ర దివ్యశ్రీచరణాంభోజ మధుపానమత్త భృంగరాజ పరమభాగవత శేషభూత నయగుణసమేత వేదాంతవిలాస వేలూరు-వేంకటకృష్ణదాస ప్రణీత సీసపద్యము.

శ్రీమదర్కకులాబ్ధిసోమ రఘువరామ-కరుణాకటాక్షవీక్షణము వలన ఆర్యవందిత వేంకటాద్రి దేశికపాద-సేవఘటించిత త్సేవకతన|విజ్ఞాననిధి తిరువేంకటరామా-నుజముని పదంబుల సంశ్రయించి|కమనీయము గహరికైంకర్యములరంగ - గావించిప్రఖ్యాతిగాంచిపైడి| పాలగోత్రభవుండు పుష్పాల రామ-దాసు డొనరించెవిష్ణుకీర్తనములలర|జన్మసాఫల్యమగునట్లు జగమునందు-విధుర విభసుప్రభాసమై వెలయుగాత.

శ్రీమజ్జగద్విలాసభాసమాన

కల్యాణనగరనివాసులగు శఠకోపదాసులవారొసంగిన

—* (అంగీకృతి) *—

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యశ్రీరంగరాజభట్టార్కదత్త బ్రహ్మరథమహోత్సవ విభవనిర్వాహకనికేత శ్రీపె...-తిరుకో-వలూరు తిరుమలముడుంబై నారాచార్యగురువర్యదివ్యశ్రీచరణారవిందసమాశ్రిత పరమభాగవత సేవాధురంధర పెద్దపాటిసద్వంశ పయఃపారావార సుధాకర కవిసంజీవి దాసపుత్ర సాధుజనమిత్ర సత్కవీశ్వరకృపాపాత్ర శ్రీశఠకోపదాస నామధేయ ప్రణీత సీసపద్యము.


సీ॥శ్రీమదచ్యుతపాద సేవాధురీణుండు-నిత్యసత్సాధుసాంగత్యరతుడు|పైడిపాలసుగోత్ర భవుడగుపుష్పాల-రామదాసుండు|శ్రీరామకరుణ|నిరుపమజ్ఞానధీనిధి ఘనగురుశ్రీతిరువేంకటరామానుజాంకగురుని|చరితంబువిరివిగా విరచించి సత్కవుల్-భక్తులు నిచ్చలు ప్రస్తుతింప|కలియు

గలుగ భక్తాగ్రగణ్యుడనగ-బేరువహించి యిలజాల పేర్మిగాంచె॥ న
గలిలోనిది జదివిన జనములకును-జిరతరంబగు పదవులువారి యొసంగు.


మహోన్నత వహించిన కర్నాటక నవాబువారి
నాత్తులకు రిసీవర్ ఆఫీసుమానేజరు
పంజేటి - నారాయణదాసుగారొసంగిన

—* (అంగీకృతి) *—

సీ॥ శ్రీవిలసిల్లు గౌరీ పుత్రకులజుండు - వాసనుడును పైడిపాల
గోత్రు। ఘనుడువీరాస్వామి గౌరమాంబలకు వరపుత్రుడై జనియించి పొ
లుపుమీర। నవనిపుష్పాల రామాఖ్యదాసుడు - తిరువేకంకటరామాను
జాంకగురుని। చరితంబుఖడ్గగా విరచించిపండితు-ల్భక్తులునిచ్చలు బ్రస్తు
తింప। ధరణిప్రఖ్యాతివహియించి దాసవర్యు డనగ మిక్కిలి బొగడొం
హరికరుణను। దీనిజదివిన వినిన నాధీరులకును - నాయురారోగ్యసం
పదల్ హరి యొసంగు.



శ్రీమతేరామానుజాయనమః.



శ్రీ పాండురంగాయనమః.

శ్రీశైలేశ దయాపాత్రం । ధీభక్త్యాదిగుణార్ణవం
యతీన్ద్రప్రవణంవన్దే । రమ్యజామాతరంమునిం॥ ౧.

లక్ష్మీనాథసమారంభాం । నాథయామునమధ్యమాం
అస్మదాచార్యపర్యంతాం । వన్దేగురుపరంపరాం॥ ౨.

యోనిత్యమచ్యుత పదాంబుజ యుగ్మరుక్మ
వ్యామోహత స్తదితరాణి తృణాయమేనే
అస్మద్గురోర్భగవతోస్య దయైక సింధోః
రామానుజస్య చరణౌ శరణంప్రపద్యే॥ ౩.

మాతాపితా యువతయ స్తనయావిభూతి
స్సర్వంయదేవ నియమేనమదన్వయానాం
ఆద్యస్యనఃకులపతేర్వకుళాభిరామం
శ్రీమత్తదంఘ్రి యుగళం ప్రణమామిమూర్ధ్నా॥ ౪.

భూతంసరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్
భక్తాంఘ్రిరేణు పరకాలయతీంద్రమిశ్రాన్
శ్రీమత్పరాంకుశమునిం ప్రణతోస్మినిత్యం॥ ౫.

గురుముఖ మనధీత్య ప్రాహవేదానశేషాన్
నరపతి పరిక్లృప్తం శుల్కమాదాతుకామః

శ్వశురమమర వంద్యం రంగనాథస్యసాక్షాత్
ద్విజకులతిలకం త్తం విష్ణుచిత్తంనమామి॥ ౧.

మిన్నార్ తడమదిళ్ శూழ் విల్లిపుత్తూర్ రెన్ఱురైక్కల్
శొన్నార్ కழల్క్కమలమ్ శూడినోమ్మున్నాళ్
కిழియఱుత్తానెన్ఱురైత్తోమ్ కీழ్మైయినిచ్చేరుమ్
వழియఱుత్తోమ్ నెంజమే వందు ౨.

పాండియన్ కొండాడ పట్టర్ పిరాన్ వన్దానె।
ఈండియశఙ్గ మెడుత్తూద। వేణ్డియ
వేదఙ్గళోది విరైన్దుకిழియఱుత్తాన్
పాదఙ్గళ్ యాముడయ పఱ్ఱు॥ ౩.

పెరియాழ్వార్ తిరువడిగళేశరణం.

శ్రీరామజయం.

శ్రీమతేరామానుజాయనమః.

శ్రీ పాండురంగాయ నమః.

పుష్పాల రామదాసుగారి కీర్తనలు.

కం॥ శ్రీలలనామణి రుక్మిణి వాలాయము దన్నుగొలువ వాంఛితుడై।
భక్తాళినిబ్రోవన్ వేచుకృపాళుని విఠలేశుదలతు భద్రంబునకై॥

కం॥ మతిమంతులుకవివర్యులుయతిగణప్రాసంబులెరిగియింపుగబాడుం
గతినే నెరుగను జానకిపతివిను పుష్పాలరామ పావననామా॥

కం॥ సంతత లక్షణ లక్ష్యము నెంతయునేజూడలేదు యేర్పడమదిని న్।
చింతింపక కూర్చితినిది వింతగ పుష్పాలరామ విమలసుధామా॥

కం॥ అమరము నాంధ్రము కావ్యము లమరగనే జదువలే దనర్గళ।
మగునీ-విమలథయచేతజెప్పితిప్రముదితపుష్పాలరామపావననామ॥

కం॥ వరకవి బృందములకు నే సరగున వందనము జేసి సారస నేత్రుడా।
వరవేల్పు బొగడి వ్రాసితి ధరణిని పుష్పాల రామదాసుడ ప్రేమన్ ॥

చం॥ జగతిని బుట్టి పుట్టి మఱిజచ్చుచునుంటిని గాని నీపదం।
బగణిత మోక్షదాయియని యెంచక సంచితకర్మ బద్ధుడై।
రఘువర వేంకటాద్రిగురు రాజుల శిష్యుడనైతి నన్నికన్।
దెగడక వేగచేకొనుము ధీవర పుష్పాల రామరాఘవా॥

రాగం నాట - (కీర్తన) జంపెతాళం.

ప॥ జయమహాలక్ష్మివర-జయసింధు గంభీర-జయ సుందరాకార।

అ॥ జయతనుసుకుమారా॥ జయ-జయా॥ (1)

చ॥ జయత్రిభువనాధార-జయభక్త-మందార
జయవిజయ-సత్కార-జయమేరు-ధీరా॥ జయ-జయా॥ (2)
జయమధుర-మృదుభాష-జయవిబుధగణతోష।
జయతు-దశవిధవేష-జయసుజగత్పోషా॥ జయ-జయా॥ (3)
జయకనకమయచేల-జయదివ్యవనమాల।
జయదీన పరిపాల-జయసుగుణ శీలా॥ జయ-జయా॥(4)
జయసు పుష్పాలరామ-జయ సెద్దుమరసుధామ।
జయ జయకోదండరామ జయవినుతనామా॥జయ-జయా॥ (5)

శా॥ శ్రీలక్ష్మీ హృదయాబ్జ భృంగ సగుణ శ్రీపాండురంగానమో।
చాలానమ్మినవారబ్రోతువనినీ సద్భక్తి యుక్తుండనై।
నాలో నిన్గానియాడి వేడిననను నట్టేట బోజాతువే।
భూలోకంబున జాల జాలివడితిన్ బుష్పాలరామప్రభో॥

కం॥ తామరపై తోయమువలె వేమఱుంతపియించుచున్న వేగమెబ్రోవ।
వన్-సామజపాలా-రమ్మిటు-భూమినిపు-ష్పాలరామబుధనుతనామా॥

కం॥ సంసారసాగరంబున గంసారీయీదలేక కడునిడుములనే।
హింసలబడితిని మునిహృద్ధంసా పుష్పాలరామ దశరథరామా

పుష్పాల రామదాసుగారి కీర్తనలు.

(కీర్తన)

ఆరభిరాగం - త్రిపుటతాళం.

ప॥ శరణు-శరణు-బ్రహ్మేంద్ది-వందిత-శరణుమునిగణసన్నుతా ।
అ॥ శరణు-సజ్జనహృదయ నివసిత-శరణులక్ష్మీసేవితా॥
(శరణు-శరణు-హరే॥

చ॥ శరణు-మందర-పర్వతో-ద్ధర- శరణుదానవ-భీకరా ।
శరణు-రవికోటి-ప్రభాకర-శరణు-వదన సుధాకరా॥శరణు॥ (2)
శరణు-రాక్షస మదవిభంజన-శరణు-రఘుకుల-నందనా ।
శరణు-భక్తసుహృదయరంజన-శరణు-సకలని-రంజనా॥శర॥ (3)
శరణు-దేవగణాది-నాయక-శరణు-ముక్తిప్రదాయకా ।
శరణు-పుష్పాల-రామపోషక-శరణు-వేంకటనాయకా॥ శ॥ (4)

శా॥ నాకాచార్యులు వేంకటాద్రులనునీ న్యాయంబులందెల్పగా ।
నాకాధీశనుతా విరించిజనకా నన్నుగ్ దరిజ్ జేర్చకజ్ ।
యీకావట్యమికేలనంచుబలుక- న్నేమందుటో విఠ్ఠలా ।
పోకల్గానుము నన్నుబ్రోవుమికనో పుష్పాలరామప్రభో ॥

నాథనామక్రియ (కీర్తన) ఆదితాళము.

ప॥ పతితపావనా- పండరినాథా-పాలింపుము-భువి-మీదా-నను॥
పాలింపుము॥ భువిమీదా॥

అ॥ రతిపతిజనకయే-గతిజేశెదవో రాధారుక్మిణినాథా॥ వో ।
పతితపావనా ॥ (1)

నారద-మునిగణ-సేవిత శ్రీమ-న్నారాయణ నాతోవాదా॥భార
మ-నాథాగ్యారాశీ-విఠ్ఠల-పంతమ-ప్రాణనాథా॥వో॥పతితపావనా॥ (2)

మకరకుండలభూష। మంజుళమృదుభాష మౌనిమానసోల్లాసా।
యిక శోధింపకుమీశా-యిటులరమ్మి-సర్వేశా- యీబాధకోర్వజగధీశా॥
ఓపతితపావనాపండరినాథా॥ (3)

శ్యామసుందర శ్రీలోల। స్వామీ ముకి తాళిజాల-నామనవి-విని-పుష్పా
ల-రామదాసుని నేలరమ్మి । రాజసమేలా రావణానుజపాలా॥ వా॥ (4)

శా॥ రాధారుక్మిణినాథ పంఢరిపురీ । రాజంచుని చెంతకుణ్ ।
మేధావంతులు జ్ఞానదేవులు మఱిణ్ । మేలౌతుకారాములుణ్ ।
ఆధారంబవు నీవటంచు మదిలో హర్షించినిణ్ వేడగా ।
భూదేవిప్రియ వారి నేలితివి గా పుష్పాలరామప్రభో ॥

కం॥ దాసునిపై దయజూడు నే జేశిన నేరంబు లెన్నొ చెడుబుద్ధినినో ।
వాసవసుతమది సెన్నుట వాసియె పుష్పాలరామ వరగుణధామా॥

నాదనామక్రియ (కీర్తన) ఆదితాళం.

ప॥ రామరామనను-రక్షింపనుయిటు । రా వేమీ। రఘురామా-నే

అ॥ పామరుడనునను-పరిశోధింపక । పతమ్ముంచు పరంధామా॥
శ్రీరామ॥ రామనను॥ (1)

చ॥ తరుణ్ణులమాయలో దగిలి నిన్ను నేదలువనైతి సీధరలో
నా-దురితము లెంచక - పుత్రుని వలెదయతో డ నేలునను - త్వరలో॥
శ్రీరామ॥ రామనను॥ (2)

అనుదినమునునిను దలచక నేభువి । నల్పులగోలిచితినయ్యా -
ఓ-దినకర వంశోత్తమదయ । తోడను దీనుని బ్రోవురా । మయ్యా ॥
శ్రీరామ॥ రామనను॥ (3)

దాసజనులయెడ దోసము లెంచక దరిజేర్చిన రామయ్యా- నీ-దా
సుడు పుష్పాల రామదాసుని దయజూడవ దేమయ్యా ॥ శ్రీరామ
రామనను॥ (4)

కం॥ గతమున జేసిన కర్మమ్ము క్షితిలోనీ గష్టమయ్యె శ్రీహరి నేనీ ।
గతిమందుట నీకిదిస । మ్మతియే పుష్పాలరామ మంజుళనామా ॥

క॥ పండరిపురవాసానీ। యెండను జేరితినినన్ను నాసలొ గొనుమకో।
ధండధరా నాపాపము చెండుము పుష్పాలరామ జయరణభీమా॥

(కీర్తన)

హెచ్చరిక - నాదనామక్రియ - రూపకతాళం.

ప॥ గోపీజనసేవితశ్రీ - గోపాలకుమారా।

అ॥ గోవర్ధనోద్ధారం। గిరి - ధరో హెచ్చరికా॥ (1)

చ॥ వరదానత జనచాతక - శరదా మురహరణా।

శరణాగత భరణాభవ - తరణా హెచ్చరికా॥ గో॥ (2)

హరవిధినుత చరణాశ్రీ - వరకౌస్తుభాభరణా।

ధరధర సకలాసురమద దహనా హెచ్చరికా॥ గో॥ (3)

శ్రీశా పుష్పాలరామ - దాసా హృదయేశా।

వాసిగనినునమ్మితిహృషీ - కేశా హెచ్చరికా॥ గో॥ (4)

శా॥ గోపీచందన। ఘోరశత్రుహరణా। గోపాలకా మంగళం।
పాపఘ్నాహరి। పాండురంగ విఠలా। పద్మాక్ష హే మంగళం।
దీపా పుద్ధవ మిత్ర పాపహరణా దీనప్రియా మంగళం।
భూపత్నీయుత మంగళంబు నిదుగో పుష్పాలరామప్రభో॥

రాగంసౌరాష్ట్రము (మంగళం) ఆదితాళము.

ప॥ రాధా మనోహరునకు। రమ్యశుభ మంగళం।

అ॥ సాధుజనా నందనునకు। సరసిజ నాభునకు॥ వేదాంత।
వేద్యునకు వెంకట నాధునకు॥ రాధా॥ (1)

చ॥ దేవాదీ దేవునకు దివ్యశరీరునకు।

భావాజ జనకునకు భవ్యశుభమంగళం॥ రాధా॥ (2)

గోవర్ధనో ద్ధారునకు। గోపిమనోహరునకు।

శ్రీవత్సధరునకు। శ్రితజనపోషునకు॥ రాధా॥ (3)

ధరలో పు-ష్పాలరామ దాసహృదయేశునకు ।
వరద గో-పాలునకు వరఘన-శ్యామునకు ॥రాధా॥ (4)

శా॥ దాసుండౌనను ధన్యుజేయకను నీ-చారిత్రమున్బట్టితే
నీసందర్శనమెట్లుసేయఁగగునో మీపాదనంబెన్నువగా ।
గాసింబెట్టకబ్రోవవే కర్షుణతో గాంభీర్యగుణార్యయుక్తా ।
భూషించంగను నెంతవాడనుసుమీ పుష్పాలరామప్రభో॥

రాగం - సావేరి (మంగళం) ఆది తాళం.

ప॥ మంగాళామని-బాగరమ్మా పెరుందేవితల్లికి
అంగానా-మణులారా॥

అ॥ బంగారు-పళ్లెరము రంగారగ-బట్టుక ముంగలా- గుమిగూడి
వంగాని-మంగళాంగికి మనసుకరుగగ॥ మం॥ (1)

చ॥ కరకంక-ణములా-కాంతి-దిశల-నెగయ-వర రత్నాభరణములు-
వసుధపై-జ్వాలియా-సరిగెలెల-చెంగు-చంద్ర-కాంతి-కెనయ
ధరలో-కరిగిరి-వరదురాణికి- పరిమళముగల-పద్మ-పాణికి॥ మం॥
కాంచీ-నగర-ని-వాసికీ-నెనుల-బాంచి-యేలినపుణ్య- శాలికీ వం
చన-లేకను-పరమిచ్చు భక్తుల- సంచితములెడ తెంచి - క్రిపసా
యించి-బ్రోచిన-మంచి-చరితకు॥ మం॥ (3)
పరమపావని పెరుం-దేవికి భక్త-పరతంత్రియగు ప-ద్మాక్షికీ ధర
లోపుష్పాలరామ-దాసునిమొఱవిని పరమకృపతో నేలివుభయ
చరణసేవనొసంగు-తల్లికి॥ మం॥ (4)

కం॥ తల్లివలెనుదయజూడుమ్రశ్రీ। వల్లభమనుదీనులైనవ్వారినికరుణా।
ఉల్లములలరగబ్రోచితి। మెల్లనపుష్పాలరామ మేఘశ్యామా॥

శా॥ శత్రుండౌనను-గుందజేశెద్దపునే సామాన్యుడాదీనుడా ।
మిత్రుండైనకెరీటినే-విధముగా మేధావిగాజేశితో।

పాత్రుండంచనకే పరాకీననుజ్ఞ పక్షంబుపోనాడితే।
పుత్రుంజూచినయట్లు చూడవలదా పుష్పాలరామప్రభో॥

నీలహారిరాగం (కీర్తన) ఆదితాళం.

ప॥ తల్లినీ-దయలేక నా-తండ్రికిదయగ-ల్గుటయకదా॥

అ॥ తల్లిలేనిబి-డ్డలుతపియించుట-తెల్లముగదయె-ల్లరకుసుధరలో॥త॥

చ॥ చేరివినుతింతూ-నా-శ్రమలెల్లనునీకెరిగింతూసారసాక్షిరో-వారిజ
నాభుని-కెరిగించియునా - నేరములెన్నక నెనరునబ్రోవుము॥ త॥
మున్నునీవ-నేకులనూ మన్ననగా నెలితివిలనూ చెన్నుమీరగా
నా-విన్నప మాలించి రవికులాబ్ధి పున్నమచందురునకు దెల్పవే
నా॥ తల్లీ॥ (3)
రాముని తోపుష్పాల-రామదాసునికొదవెల్లా-సామజయానా-ప్రే
మమలరగను వేమరుదెలిసియు- భూమినినికపు-ట్టింపకనేలవె॥త॥

శా॥ ఆబాల్యంబుగనిన్నుగొల్చిన నను-న్నన్యాయమేచేసియే।
సౌభాగ్యంబులనియ్యక-న్నిడుముల న్జరించితేవితలా।
యీభాగ్యంబునకా నినున్గొలచినే నిక్లైతినేమందునో।
భూభార్యాయుత నాకుదిక్కెవరికఁ బుష్పాలరామప్రభో॥

రాగం సావేరి (కీర్తన) రూపకతాళం.

ప॥ తల్లీ-నిను-నమ్మితీ-పెరుందేవి-తల్లీ-నినునమ్మితీ॥

అ॥ కల్లగాదునీ-యుల్లమున-నను-కరుణజూడుము-కమలలోచనీ-
మల్లిజననముడు రాక ననుమన్నించి- మాధవునితో- దెల్పునా।త॥

చ॥ శ్రీదేవరాజులరాణీ నన్ను శోధింపకుము పద్మపాణీ-నీదెభారము
గాక-యికనన్నాదరించ నెవ్వారులేరు అనాథపోషకుడై వెలుగు
శ్రీ-హరితో దెలిపినా-దురిత మణచుము తల్లీ॥ (2)
చిన్ననాటి నుండినే నిన్నూ। చాలానన్నుతింపుచున్నా నన్నూ
కన్నతల్లివి గాననేడు కఠినమెందుకు కరుణజూడు-చెన్నుగా। వరదునికి
చెవులను విన్నవించు విధంబుజూడుం తల్లీ॥ (3)

జాలము జేసుట మేలా! చాలు చాలు జన్మము లెత్తి-బాలా పా
లుమారక భక్తులను మును పాలించిన బలు మేటివి పు-ష్పాలరామ-
దాసుడనునీ పాల బడితిని నీలవేణీ॥ తల్లీ॥ (4)

శా॥ తల్లిన్దండ్రిని గావిడిన్ని లిపియా-ధన్యంపు తీర్థంబులన్ ।
ఉల్లంబందున బ్రీతిభక్తియును మే లుత్సాహమున్ గల్గిభూ ।
మెల్లన్ గ్రుమ్మఱి స్నాన సంధ్యలు మొదల్ సత్కృత్యంబులుం ।
జేయుచున్ పుల్లాబ్జాననుడుండు-పండరిగనెన్-పుష్పాలరామప్రభో॥

రాగం కల్యాణి (కీర్తన) చాపుతాళం.

ప॥ తల్లీ సీతా నీదు దయలేకికను నాదు తండ్రికీ-నయ-గల్గదు
అ॥ యెల్లలోకములను-నేలు శ్రీయఃపతికి-వల్లభివైయున్న-తల్లి॥
ననుగన్న॥ తల్లీ॥ (1)

ప్రహ్లాదనారద పరాశరులునీ పెద్ద బిడ్డలో భువినీ ఆహ్లాద కరు
డంబరీషుడు వ్యాసుం డాప్త బంధువులో నీకూ-సాహ్లాదులైనయా-
శుక శౌనకాదులు సఖులౌదురో నీకూ ఆహ్లాదముగవీ రందరి రక్షించి
విహ్లాదుడగునన్ను వేగ బ్రోవు మనునా॥ తల్లీ॥ (2)

పుండరీకుని చెంత చేరి బ్రోచినాడు కుండలిశయనూడూ అండ
జేరిరుక్మాంగదర్జునులకు అభయమిచ్చినాడూ-నిండుదయతో వి-భీషణున
కులంకనిచ్చి యేలినాడూ మండితగుణనను బ్రోవనీ భువియందు అండ
జగమునని-కిని దెల్పుము ముందు॥ తల్లీ॥ (3)

జనకచక్రవర్తి నాంజ నేయుల్ను సంరక్షింపగలేదా వనమునను
న్న వాల్మీకమునికిని-వరములొసంగలేదా-ఘనదురితాను బంధుండబా
మీళుని-గాచిరక్షింపలేదా అనవరతము పు-ష్పాలరామదాసుని వినుతిం
చెడిగావు మని దెల్పవె నేడూ॥ తల్లీ॥ (4)

కం॥ అచ్యుతుని వక్షమందున । ముచ్చటగా నిలచిభక్త । ముఖ్యులనె
ల్లన్ । హెచ్చుగ పరిపాలించెదు । లచ్చి యొసగు సద్గతులను।
లాలనతోడన్ ।

శా॥ అక్రూరాదుల్ । అతిమిత్రులుద్ధవులునా। యంతఃప్రియుల్ నార
దుల్-శక్రాదుల్ సహ శాంభవీ సహజులా-సర్వేశ సోపానదేవ్
వక్రంబేదియులేని భక్తియుతులై వర్ణించి సేవింపభూ చక్రంబే
లెదు శైవమీపుగదరో । పుష్పాలరామప్రభో॥

(కీర్తన) సుజనజీవనం సుగుణభూషణం అనువర్ణమట్లుగా.

నాటకురంజి - (కీర్తన) రూపకతాళం.

ప॥ అలమేలుమంగమ్మా-నన్నాదరించవమ్మా॥అలమేలుమంగమ్మా॥

అ॥ జలజలోచనీ । భవ । భయవిమోచనీ యిలనీమృదు పదయు
గముల సెదను నమ్మితినీ॥ అల॥ (1)

చ॥ శ్రీనివాస- వక్షవాసి- శ్రితజనోల్లాసీ- భానుకోటిప్రకాశి - భవభ
యనాశీ- మానసమునసూ- నిను-మరువలేనికనూ-దీనజనసం - త్రా
న-నేనియ్యా-దీనమైతినీ॥ అల॥ (2)

అవనిమానవులకు-సిరు లనుగ్రహింపలేదా - అలబ్రహ్మాదులకుసర్వ-
సంపదనీవు-గాదా- వివిధ-గతులనూ-నిను-వేడితి- దయనూ- భవ
సంఘము లెల్లద్రుంచి- పాలింపుముననూ॥ అల॥ (3)

శరణాగ- తాళికెల్ల- సేవయొసగినావూ-అరమరలేకను భక్తుల-కభ
యమిచ్చి- నావూ-శరణన్నవినవూ-నను- సంతరించవూ- ధరలో-
పు-ష్పాలరామ-దాసునిబ్రోవూ॥ అల॥ (4)

శా॥ శ్రీనాథా గజ రాజునేలుతటినీ । చేజిక్కనే లంచమున్।
ద్దీనాలాపముల । న్వినే ధ్వారవనే ధీసన్నుతా గొల్చితిన్।
నేనేమైనను లంచమిత్తుననుచు న్నిక్కంబనీ వెంచితో।
పాపిసామ్మొక కానులేదుగతిరో పుష్పాలరామప్రభో॥

జావళి-ఇన్నాళ్లవలెగాదె అను వర్ణమట్లుగా,

జావళి - రాగం - నాథనామక్రియ - యేకతాళం.

ప॥ శ్రీరంగనాంచారమ్మా బ్రోవయిటు । శీఘ్రమెుర్రాకుండు టకుయేమి
హేతువమ్మా॥ శ్రీరంగ॥ (1)

అ॥ శ్రీరంగరాయుని రాణివౌ విననవేనే। శౌరినవరముల కొదువలన్నియు దీర్చ। రాగదవే। ననురక్షింపావే। యిదితగవే యిక। నెవ్వరిని। వేడుకొందు॥ శ్రీ॥ (2)

పామరుడగుననున్ను। పాలింపకవీడను। నేమముతోనిన్నే। నెర నమ్మియున్న। వాడనవే-నా! వరమియ్యవే కడు పేదనవే। కరుణింపవే॥ శ్రీ॥ (3)

ధరణి పుష్పాలరామ దాసునినేలిన - పరమపావనిరో నా పలుకులనూ। వినవలెనూ।మదిగనవలెనూ ఇయ్యాలనూ॥ శ్రీ॥ (4)

శా॥ కాసున్వీసములేక గష్టపడెదగా గంజాక్షు కంసాంతకా।
యీసంసారపుబాధలో-మునిగితి న్నింకైన రక్షింపవే।
యాశాపాశము లంటజేయకనునా కాధారభూతుండవై।
పోషించంగలవాడవే విఠలరెూ పుష్పాలరామప్రభో॥

తోడిరాగం - (కీర్తన) రూపకతాళం.

ప॥ కరుణజూడవమ్మా తల్లి కరుణజూడవమ్మా కరిగిరీవరదునికొమ్మా॥

అ॥ పరమాపా। వనుయురమున భాసిల్లగ వెలసీ యీ।ధరలోగల చేతనులకు।దర్శన సంపదలిచ్చి దయతో నేలినలచ్చి॥ కరుణ॥ (1)

ఎల్లలోక ములను నేలు తల్లివైన। నినుబోలు తల్లియులే- దనుచును నా। యుల్లము రంజిల్లగనిను కొల్లగ నుతియించెదనను॥క॥ (2)

అండాజా వాహానునికి అంతరంగమైనరాణి।మండలమున నిను వలగొని।దండిగ వేడితినిన్ను దయతో నేలవెనన్ను॥ క॥ (3)

దేవరాజులకునాత్మ దేవియైన పెరుందేవి।భావమలర పు-ష్పాలరామ భక్తుని భావంబెరిగియు ముక్తినొసగ నీకేతగు॥ క॥ (4)

కం॥ యతిరాజవరుని। పదముల నతిశయముగ మదినిదలచి। యతులి తభక్తిగా। నుతులగా జేశెడివార్లకు।సతతంబును పరమపదము సామీప్యమగుగా॥

(కీర్తన) రాగం - సౌదనామక్రియ - రూపకతాళం.

ప॥ భాష్యకారా। గురువర భాష్యకారా।
అ॥ శేషావతార శ్రీ। భూతపురీవర॥ భాష్య॥ (1)
చ॥ గురునియాజ్ఞ। మీరినరులకృపతోను బ్రోవదామో।
ధరగోపురా। మెక్కిమంత్రము ధాటిగ జల్లిన మేటియగునట్టి॥ భా॥ (2)
కంచినగర మునసువరదు కైంకర్యము సేయగోరి।
మంచితీర్థమెత్తిసా యించి మించి సంత సించిన యట్టి॥ భా॥ (3)
యాదవప్రకాశువద్ద వేదములనభ్యసించు నెడల।
భేదార్థము వినిమదిలో ఖేదము నొందియు వాదించినట్టి శ్రీ॥ భా॥
ధరలో పుష్పాలరామ దాసునిదరి జేర్తునని।
పరునితోడ బలికియిలను పాలనజేయను లీలతో బుట్టిన॥ భా॥ (5)
కం॥ శేషావతారభూతుని। శోషిత పాషండ తండు। శుద్ధవివేకుణ్।
భాషాపతి నుతునిమిత భాషుని। రామానుజార్య బ్రస్తుతి జేతుణ్॥

(కీర్తన) రాగం బ్యాగ్ - ఆదితాళం.

ప॥ రామానుజాయను। నామ। మంత్రమునీవు వేమారు స్మరియించవే।
నీవు। వేమారు స్మరియింపవే॥
అ॥ పామరసంసార భ్రాంతులణచును। పాడి। యాడీ వేడవె మనసా॥
రామానుజా॥ (1)
చ॥ యెల్లలోకములు నేలెడిశ్రీభాష్య కారులెవో మనసా-కల్లగాదుయతి।
రాజుల భజియించి కడతేరవే మనసా-పుల్లమలరభూత పురవిహారుని
సదా మల్లించి మల్లించి మతిగొను-వో మనసా॥ రామా॥ (2)
చల్లనికృప డిల్లకేగి చల్వపిళ్ళ। జెలగ దెచ్చెనె మనసా। మెల్ల మెల్లనె
యొదిరించి షణ్మతముల। కొల్లలాడె నెమనసా అల్లాడక యతిపతి।
రాజుగతియని-యాడీ-పాడీ వేడుక-లలరగ॥ రా॥ (3)
భాసురముగ భక్త జనులతో ద్వేషము బడబోకు। వో మనసా వాసి
గ పుష్పాల-రామదాసుని నేలు। వరయోగి, వో మనసా కోశిబాధము
లు। కోర్కె-లుడుగు వారి- కోరీ-కోరీ-కోరియుండుమనసా॥ రామా॥(4)

కం॥ సీతాపతి ఏనులెల్లను । ప్రీతితో నెరవేర్చి ధరను పేరు గొనినని।
ఖ్యాతింబొగడ । తరమ నా। దాతావీరాంజనేయ దరిజూపగదే॥

(కీర్తన) రాగం-వసంతం - ఆదితాళం.

ప॥ ప్రసన్నాంజనేయా నాదు ।

అ॥ వ్యసనంబెల్లను వేగ।నశింపజేయ వేమయ్య-ప్రసన్నాంజనేయా॥

చ॥ దుష్టరక్కసులను ।ంద్రునిమితి । ఎళనాదు । కష్టములనుబాపు।
కరుణతో మహాప్రభో॥ ప్రస॥ (2)

అంజని సుతరిపు। భంజన నామది రంజిల్లజేయునీకు అంజలి-జే
సెద॥ ప్రస॥ (3)

మెత్తడనుచునను।మరచుటన్యాయము। ఉత్తమోత్తమ వో చిత్రా
రిపురవాస॥ ప్రస॥ (4)

ధరలో పుష్పాలరామ దాసుకోరికెపేర్చి। నరగునబ్రోవు మిక।
సాగి మ్రొక్కెదనీకు॥ ప్రస॥ (5)

శా॥ శత్రుత్వంబైనను రావణుండతని నాత్మాత్తమునీ । బ్రోచితే ।
పాత్రుండంచనక। న్ననుణ। గతినుదై పాలించకున్నావుయా।
ఉత్తారీస్తుత పాండురంగ విఠలా యుత్సాహమా నీకునే ।
పుత్రుందే దయలేదుగా విడువకో పుష్పాలరామప్రభో ॥

రాగం - (కీర్తన) నాధనామక్రియ - ఆది.

ప॥ శరణుజొచ్చితినిగో-పాలా- నన్నరమర సేయక కరుణింపవేలా

అ॥ స్థిరముగి-నమ్మితిచాలా నర।హరినేనీ దాసుడనయ్య।యీవేళా॥శ॥

చ॥ పంచపాండవస।హాయా యింత వంచననేయుట వలదప్ర
మేయా పంచజేరితి బ్రోవవయ్యా కోప। గించ తగ్గదునిన్ను॥ కీర్తిం
తునయ్యా॥ శర॥ (2)

పతితపావన బిరుదాంకా।నా। గతినీవనుచున మ్మితిని।శు భాంగా
నరులనునే గొల్వలేకా నిన్ను బతిమాలివేడితి పలుకుప రాకా॥శ ॥(3)

శ్యామసుందరకామ (జనకా।నీ। ప్రేమజూపవదేమి నామీద-యు లుకా । నామనవి వినుమియే । మరకా-నీ । నామమెగతియని నమ్మితి గను కా॥శర॥ (4)

తిరువల్లి క్కేణిని వాసా।నా।దురితములనువేగ ద్రుంచు। సర్వే శా పరమపురుషజగ।ధీశా।వేద।పురుష లక్ష్మిమనో౦। భోజనివాసా॥శ॥(5)

ధరలోన బుష్పాలరామ దాస వఘని మొఱవినక వదలుటఘ నమా సిరివరయిది ధౌర-తనమా భక్త। వరద నే।జేసెదు మొఱ చెవి వినుమా॥ శరణు॥ (6)

శా॥ భక్తాగ్రేసరులెల్ల జుట్టుకొనిని। స్ఫురత్సంపుతాళంబులన్।
ముక్తిన్గోరుచు విఠలా।యను మబ। ల్మోదంబుతో। నాట్యముల్।
శక్తిన్ జేయుచు। నాడి పాడి శ్రమచే। సర్వేశని।నెన్నుచున్।
భుక్తింగోరక యుండిరంచు విన వో।పుష్పాలరామప్రభో॥

శా॥ శ్రీశోకాపర మాది।నందులునునా। శిష్టుల్। కవీరున్కమాల్ ।
దాసుల్మీరసి కాముదారి।యునునా ధన్యుల్।మదన్మోహనుల్।
యీశాదసంచు కుమార నారయణులున్।జూచిన్మయానందులున్
నోన్నసాధుప్రియు విఠలా।యని రెయో।పుష్పాలరామప్రభో॥

కం॥ నాదుతలవ్రాల ననుపరి శోధన।జేసెవహాయింక।సుజనోద్ధారా ।
వేధన నే బడలేరా శ్రీధర పుష్పాలరామ। శ్రీరఘురామా॥

రాగం సురటి (కీర్తన) ఆదితాళము.

ప॥ భజనసేయవె మనసా। భక్తితో।భజన।సేయవె మనసా॥

అ॥ భజనసేయవె మన। భుజగ శయనునీ। సుజనులతోనుగూడి నిజభక్తినివేడి ॥భజన॥ (1)

చ॥ దేవాది దేవుని దేవకి తనయుని భావజ జనకుని భవ్యచరిత్రుని॥ భజన॥ (2)

సరసిజ నేత్రుని సనకాదిస్తోత్రుని సరియెందులేదని సతతము మతిబూని ॥భజన॥ (3)

గోపీమనోహరుని గోవత్సపాలుని ఆపద్బాంధవుని ఆదిపురుషోత్తముని ॥భజన॥ (4)

ఖగపతి గమనుని కౌస్తుభవక్షుని నిగమ వందితుని నిరుపమ దేవాలుని ॥భజన॥ (5)

ధరలో పుష్పాలరామ దాసుని నేలిన పరమపావనుని పంకజ నాభుని ॥భజన॥ (6)

శ్రీమతేరామానుజాయనమః.

వానమామల ౮౩-డో పీఠం స్వాచార్యతనయు.

శ్రీమద్వాన మహాద్రిసంయమిపద ద్వంద్వాబ్జ భృంగాధిపం ।
శ్రీమద్విష్ణు హృదాత్మజా పదయుగే విన్యస్తభక్త్యుజ్వలం।
భృత్యం తద్వయ గూఢభావ విశదీకార ప్రవీణంసదా।
శ్రీరామానుజ యోగివర్యమనఘం సేవేగుణాంబోనిధిం॥

(స్వాచార్యస్తుతి)

గీ॥ వానమామల జియ్యరు వారిపాద ।
పంకజంబులు నెదలోన బదిలబఱచి ।
ధ్యానమొనరించు శిష్యుని ధన్యుజేసి ।
పరమ పదమియ్య వేడితి బరగ నిపుడు ॥

రాగం యిందూస్తానికాపి (కీర్తన) ఆదితాళం.

ప॥ వందే శ్రీమ ద్వానాద్రీశం- వందిత శ్రీమ ద్వరయోగీశం ।

అ॥ బంధమోచనప్రభావ యతీశం సుందర రూప విజిత కామేశం ॥వం॥ (1)

చ॥ విగతప్రాకృత వస్తువిచారం భగవచ్చరణసుభావితసారం॥(2)
నిగమాంతార్థ నిర్ణయధీరం । అగణితకల్యా । ణగుణాకారం॥ వం॥
సారాసారవి చారప్రచురం సారాచారస్థాపకచతురం (4)
మారోపమసుకుమారశరీరం ధీరరామానుజ దివ్యాకారం॥ (5)

మాన్యగుణా. గుణ మహితాభేదం మారకార్య దుర్మత విచ్ఛేదం॥ (6)

ధన్య పుష్పాలరామ దాసాసుమోదం ధాత్రీసమ శమ దమగు
ణమోదం॥ వం॥ (7)

శా॥ శోధింపంగను నెంతవాడ వితలా। సుశ్శీలుడ నానునన్।
బాధల్ బెట్టుట। ధర్మమార్గ మగునే। భాషాపతిస్తోత్రనీ।
పాదంబుల్గతి।యంచు నమ్మితినినా పాపంబులన్ దల్వకే।
బోధింపన్దగదే।కృపాజలధివై పుష్పాల రామప్రభో॥

కం॥ ఎన్ని విదంబుల।శ్రీహరి।నన్నీ శ్రమ బెట్టనేల। నాతలవ్రాలా। చిన్నె
లు చేసెదవేలా। సన్నుత పుష్పాలరామ శాశ్వతనామా॥

కం॥ మఱచుటధర్మమె।రామా త్వరగరుదుని నెక్కి సొక్కి తరలియురమ్మా।మొఱలిడిసోలితి।గనుమా గిరిధర పుష్పాలరామ-కీర్తితనామా॥

కీ॥ఏలరాకరుణాలవాలకృష్ణా అను కీర్తన వర్ణమట్టుగా

శ్రీమాన్ వేంకటాద్రిస్వామి సద్గురుభ్యోనమః.

(కీర్తన) రాగం కమాసు - ఆదితాళం.

ప॥ ఔతరించెను। వేంకటాద్రులు అవనితలమునన్ । ఔతరిం
చెను వేంకటాద్రులు॥

అ॥ భూతలమునప్ర। ఖ్యాతితోడను ఖాతవంశము ధరను। త
రింపగ॥ ఔత॥ (౧)

చ॥ అక్షయ వత్సరశుభ వుత్తర ఫాల్గుణశుద్ధ । పక్షపు పున్నమో
త్తమ ఫల్గుణియందు। రక్షకునాజ్ఞ్యనుసోమ వృశ్చికలగ్న వెం
కమ్మ। కుక్షిభాగ్య మహిమశ్రీ వత్సగోత్రజులై క్షమ॥ఔత॥ (౨)
ఎల్లలోకములకెల్ల నెన్నిక జెందినయా। అల్లూరిగ్రామపు అగ్ర।
హారమునందూ। తొల్లిటి సుకృతము। లెల్లను। పోగైయొక మొ
ల్లగబుట్టెనుభువి। ముద్దుగుల్కు వెంకయ్యకు॥ ఔత॥ (3)
పుట్టెను।కృష్ణానదియు। గట్టునను యాదవేశు। పుట్టిన వేళకుసరి।
కట్టియుండుగా। అట్టివారి చరిత్రము ఆదిఅంతములనెల్ల । పుట్టి
యుండ జేశితి పుష్పాలరామ దాసుడిల॥ ఔతరించెను॥ (౪)

వ॥ శ్రీమదుభయవేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యోభయ వేదాంత ప్రవర్తకులును శమదమాద్యనంత కల్యాణగుణగణ పరిపూర్ణులును జ్ఞాన భక్తివైరాగ్య సంపన్నులునునగు భగవత్కైంకర్య కుతూహలులును పరమహంసస్వరూపులును అవతార పురుషులునునగు శ్రీమాన్, వేంకటాద్రిస్వాములని ప్రపన్నగోష్ఠి చేకొనియాడంబడిన మహానుభావులగు శ్రీతిరువేంకట రామానుజజియ్యరుగారి (చరమతనయలు.)

శ్లో॥ విఖ్యాతే ధాతువర్షే దివసపరి వృఢే కుంభగే కృష్ణపక్షే తిథ్యాం సప్తమ్య భిఖ్యాయుజి శశిదివసే న్మైత్రతారాసమేతే శ్రీరంగేశాం ఘ్రిపద్మే సతత విరచితా శేషకైంకర్యలక్ష్మీః శ్రీమాన్ రామానుజార్యః పరమపదమగాత్ వేంకటాద్రీర్యతీంద్రః.

శ్లో॥ మాఘమాసే కృష్ణపక్షే సప్తమ్యామిందువాసరే రామానుజయతిః ప్రాయాత్ స్వపూర్వా ద్యుషితంపదమ్.

కం॥ నారాయణయనిపిలువగ-నేరాయనిమాటుపలుక-వేమిదిబిగువో।
ఘోరాపదలం బడితిని-రారాపుష్పాలరామ-రాక్షసభీమా ॥

కం॥ వేగమె ననుజేకొమ్మిక భాగవతులపాదధూళి భక్తిశిరమునన్ ।
బాగుగదాల్చుట యొకటే నేగనపుష్పాల రామ-నేడిటురమ్మా॥

శా॥ మాతాపితృ లిల పాదపంకజములన్ । మందారపుష్పంబులన్।
ఖ్యాతిన్ జెందిన కేతకీ సుమములన్ గైకొంచునాచంద్రభాగ్ ।
శ్రీతీర్థంబభిషేకముల్ సలిపియా చెల్వొంపు పుష్పాలచే ।
పూతాత్ముండగు పుండరీకుగొలిచెన్ పుష్పాలరామప్రభో ॥

నాథనామక్రియ - (కీర్తన) ఆదితాళము.

ప॥ భజింతు చెందమునన్ మదీయ భవవన-కుఠారకున్ ।

అ॥ సుజనవంద్యు తిరు-వేంకటరామానుజజియ్యరుపద పంకజయుగమున్॥ భ॥ (1)

చ॥ అజ్ఞానత్రయ మణచిలోకక్షుల సుజ్ఞానము వెలి-గించెడిదీపము॥భ॥(2)
ఘోరపాప ప-ర్వతరాసులడెగ బారగూల్చుశో భనకరవజ్రము॥(3)
తాపత్రయదావాగ్నులమార్పెడి యేపుమీరు ధారామృతవర్షము॥భ॥
భవకూపమునందు బడినజనులను అవలీలనుపై కెత్తెడి యంత్రము॥భ॥
అమరేంద్రాదుల కరుదగుసీమకు శ్రమలేక నెగొం-పోయెడు తేజము॥(6)
ధర పుష్పాలరామ దాసునిమది నిరవుగ నివసించెడిగురురాజము॥ భ॥

శా॥ కాంచెన్ నిన్నడు బాలుడై భ్రుపుడు స త్కారుణ్యాహేవిఠ్ఠలా।
యుంచుంగోల్చిరి చంద్రగోరకులునీ యాధారమే వేగర।
మ్మంచు న్ప్రార్థన వేంకటాద్రిజియరుల్ మాపున్నగల్ చేయగా।
పొంచే కాచితి వెంతధన్యుడతడో పుష్పాలరామప్రభో॥

కం॥ మాతాపితురులు మడియగ బ్రీతిని గురువేంకటాద్రి-ప్రియశిష్యు
డనై।చేతోముదమందితినా।ధాతాపుష్పాలరామ దానవభీమా॥

కం॥ ముప్పున యమకింకరులకు।నొప్పింపకునన్ను బట్టి యోకమలాక్షా।
చెప్పితి-నికనను మఱువకు తెప్పనపు-ష్పాలరామ-త్రిభువనకామా॥

కీ॥ పాండురంగవిఠ్ఠల దయతోనను పాలింపగరాదా అనుపల్లవిమట్టుగా,

రాగంముఖారి (కీర్తన) రూపకతాళం.

ప॥ శ్రీమాన్ వేంక-టాద్రి గురునిభ-జించి మనవెమనసా।
అ॥ ధీమణి మణివై పరమ పదము సెం-దెదవు వేగమనసా॥శ్రీ॥ (1)
చ॥ తంబురు తాళమృదంగ గతులతో తనువుమరచి మనసా।
తుంబురు-నారద మునుల క్రియ యతని స్తుతింపవే మనసా॥శ్రీ॥ (2)
భగవ దనుభవమె పోషకమై భువి బరగెనతడు మనసా।
భగవత్కైంకర్యము భోగ్యంబై ప్రబలె నతడు మనసా॥ శ్రీ॥ (3)
భువిలో పు-ష్పాలరామ దాసుని బ్రోవను-ప్రబలెనతడుమనసా।
అవతరించె ప్రహ్లాదాంశంబున నునుపముడై మనసా॥ శ్రీమాన్
వేంక-టాద్రిగురుని భ-జించి మనవె మనసా॥ శ్రీ॥ (4)

శా॥ రామా రాఘవ రామచంద్రయనుచున్ రాత్రింబగల్వేడగా।
నేమోయూరక జాగుసేయుటలు నే నేమందునో పూర్వముల్।
వేమారున్నిను చుందు తాపసఘను ల్వేడన్ గన్నుసుల్సేయగా।
భూమిన్ భక్తుల కల్పభూరుహామ నిన్ పుష్పాలరామప్రభో॥

కీ॥ తల్లిజానకి నీకృపలేక నా తండ్రికి దయగల్గునా అనువర్ణమ్ముగా.

కల్యాణిరాగం (కీర్తన) ఆదితాళము.

ప॥ రామా-రఘుకుల-ధీమణీ-నన్నూ రక్షించు కృపతోని ధ్గారుణీ॥
వేమారు నీపాద తామరస యుగము నామది నుంచెద।
నన్ను నీదేర్పుమీ॥అ॥ప్రేమజూడవదేమి నాపై సామగానవిలోల సుగు
ణ స్తోమ నిర్జితకామ విబుధ లలామ సీతా- కామ శ్రీరఘు॥ రా॥ (1)

చ॥ ఎన్ని విధముల నుతించినానన్నూ మన్నింపవదియేమి వంచనా
పన్నగ శయనయా పన్న సంరక్షణ నన్ను మన్నింపనీ కన్న ధన్యుల
గాన-కన్న తండ్రివి నీవెయంచును పన్నుగానీ చిన్ని పదములు సన్ను
తించినగాని దయరా-కున్న దేమని విన్నవింతును॥ రామా॥ (2)

నీరజ దళ నయనా భక్తజన ఘోర కలుష హరణా కారణక
ర్తవూ కమలా భర్తవూ సారసభవనుత చరణయుగళుండవూ-చేరి
నన్నిటు బ్రోవకుండుట మేరగాదుర శ్రీరఘువీర సారెకునునీ నామస్మ
రణ నే-మారకను నే కోరి సేతురా-రామా రఘుకుల ధీమణీ నన్ను॥(3)

నూరజనకనాతో వాదా నా నేరమెంచకు రఘు-నాథా-నారద
వినుతపా దార విందక్షీర వారిధిశయనశృంగారసూ ధీరా-జారచోర
గభీర సుజనో-ద్ధార నాయెడ నేరమెంచకు రారపుష్పాల రామదాసుని
భూరిపాపవి దూర ధీరా॥ రామారఘుకులధీమణీ॥ (4)

ప్రకటన.

వ॥ సకలదేశములలో నుండగల అఖిల భక్త శిరోమణులారా! పాలుమారక మీస్నేహితులకు శ్రద్ధతో జదివిచూపుడు. అత్యాశ్చర్యకరమగు విశేషమహిమలుగల నూతన చరిత్ర ౨౨ సంవత్సరములకుముందు జరిగిన సంగతులేగాని బహుకాలములకు ముందు జరిగిన సంగతులుగావు.

వ॥ మమసద్గురునాథులు పరమభక్తులు పావనమూర్తులు- కర్మరహితులు జ్ఞానపూర్తులు-అరిషడ్వర్గము లణచినధన్యులు బ్రహ్మచర్యమెడబాయని నిపుణులు హరిపాదాంబుజ అమృతపానులు వరదునిభక్తులు పరమపవిత్రులు కైంకర్యనిరతులు కామరహితులు ఇక్కలియుగ ప్రహ్లాదావతారంబనియు అవతారపురుషులనియు ప్రపన్నగోష్ఠిచే కొనియాడంబడిన మహానుభావులగు పరమహంస స్వరూపులగు శ్రీమాన్- వేంకటాద్రిస్వాములని దివ్య తిరునామముచే తేజరిల్లుచుండిన శ్రీతిరువేంకట రామానుజ జియ్యరుగారి ప్రభావవిశేష మహిమలుగలచరిత్ర.

(విషయసూచిక (సీసమాలికగా) నిందునజేర్చియున్నది.)

వ॥ ఇదిగాక యిమ్మహానుభావుని చారిత్రము మూలగ్రంధములు (3) విధాయకమ్ములుగా మిక్కిలి బాహుళ్యముగా వెవ్వేరుగా3పుస్తకములుగా వ్రాయబడియున్నవి.

(1)-టో భాగము-పద్య గద్య రగడరూపంబుగా నత్యద్భుతంబుగా-నమరినచారిత్రంబొకటి.

(2)-డో భాగం-తోహారాలుగానున్ను కథను అనుసరించిన కీర్త నలుగానున్ను మిక్కిలిఅన్వయమగు కందపద్యములు సీసపద్యములు సీస మాలికలు చంపకములు శార్దూలములు ఉత్పలములు లావణీమనోహ్లా దముగానున్ను భక్తిరసముగాను యున్నట్టి చారిత్రం బొకటి.

(3)-డో భాగము- ఈమహాత్ముని కథ ఆదిఅంత్యమువరకున్ను తోహారాలుగా వ్రాయబడిన్న చారిత్రంబొకటి.

(4)-గో భాగము అఖండ భక్తి జ్ఞాన సంపన్నురాలగు సక్కుబాయమ్మగారి మహిమలు మిక్కిలి మనోహ్లాదముగా శార్దూలవృత్తములుగా నమరియుండగల చారిత్రంబొకటి.

మరియు శ్రీకృష్ణపరమాత్ముని లీలావిషయముగా సంకీర్తనలు కొన్నియు భక్తిసార క్షేత్రంబగు పండరాపురంబునతొల్లి అఖండ భక్తిజ్ఞాన-సంపన్నులగుఅనేకభక్తకోట్లనుబ్రోచిన శ్రీపాండురంగవిఠల్ నాథునివిషయముగాను పరిపరివిధములుగా రచియింపంబడిన సంకీర్తనలు-కొన్నియు జావళివర్ణమట్టుకీర్తనలు కొన్నియు ఇంద్రసభవర్ణ మట్టుకీర్తనలుకొన్నియున్ను ముద్రింపఁబడును. ఇదిసుమారు (4-5) భాగములు కావచ్చును.

ఇదిగాక పుష్పాలరామదాసుగారిచే రచియింపబడిన శ్రీహరి నామసంకీర్తనలు-మిక్కిలి భక్తిరసముగా-నుండును.

మఱియు పుష్పాలరామప్రభుశతకంబొకటి- పుష్పాలరామస్తవం బొకటి శ్రీపండరిపురక్షేత్రమహిమ సహితంబుగా శృంగారంబైనపెండ్లి పాటల పుస్తకంబొకటి స్వతసిద్ధముగా-నున్నది.

☞ ఇట్లు, పుష్పాలరామదాసు.

సీ॥ ఎల్లలోకంబులు। నెన్నికకెక్కిన అల్లూరనెడుగ్రామ యగ్రహారమున
వెంకయాఖ్యుఁడౌ। ఘనుడుశ్రీవత్సగో । త్రునిదేవి వెంకమ యను
పతివ్రతకు శాలివాహనశకము । పదునెనిమిదినూర్ల । యరువదిరెం

దును జనుతరిని । యక్షయ-వత్సరమందు । ఫాల్గుణశుక్ల పక్షమి।
యుత్తరఫల్గునీ దు । దినముసవృశ్చిక । దివ్యలగ్నంబునం । దవత
రించెనుకృప । నవనివేంక (గి) టాద్రి-సుగుణాలవాలు । డత్యద్భు
తంపు । మహిముదార్యనుతుండుశ్రీ । మంతుడనుచు । నార్యులెల్ల
నుబొగడగ । నబ్జనాభు భక్తి తనదివ్యతనువున । రక్తిమీర॥

కం॥ తల్లియు-దండ్రియు-నన్నలు। నెల్లరయొక్క-ప్రేమసలుప డిమాత్రముశ్రీ
వల్లభు-వనిశము-మరువడు।తొల్లిటిప్ర-హ్లాదుమహిమ-దోపగజగతిన్॥

కం॥ పంచాబ్దంబులపైనను పంచాయుధ ధరునిమీద భక్తిపొడమినన్।
మించెను ప్రహ్లాదునివలె నెంచదరమె వేంకటాద్రి నిలనెవ్వరికిన్॥

చం॥ గరుడుని మూపునెక్కి-కొని కౌస్తుభమున్ ధరియించిసొంపుతో।
నురుమణి వజ్రభూషణము లొయ్యనదాల్చక వేంకటాద్రికిన్ ।
గిరమరుదారనెయ్యమున గంటికిదోచియు గామరూపుడై ।
తిరముగ శౌరియిట్లనుచు తేజముమీరగ బల్కెనత్తరిన్ ॥

కం॥వరమణిరత్నమయంబగు కరమరుదగు వైరముడియు-ఘనముగనాకున్
సరగసమర్పించియునీ-విరవొందగకీర్తిగనుము-యిహపరములందున్॥

కం॥ పాడుచు-నృత్యముసేయుచు-గాఢముగా-భక్తిసలిపి।
గరుడధ్వజునిన్ వేడుచు పరవశమొందుచు।
జూడగలిగెననుచుబడలి చొక్కెనయంతన్ ॥

తే-గీ॥భక్తవత్సలు-డైనట్టి పరమపురుషు నార్తజనపోషు।
నజరుద్ర-యమరవినుతు డైనవరదుని-పదముల ।
కలిముదమున మ్రొక్కి సేవించెనప్పుడు చక్కగాను ॥

కం॥ పొందుగ్గదీర్ఘదండమిడి హాయొసగంచును లేచివేగమే ।
సుందరుడైన శ్రీశునెద జేర్చుక సుస్థిరభక్తితోడుతన్ ।
సంపుతాళ-తంబురయునట్టి కరంబునబట్టి గజ్జలున్।
సందడిసేయగా ఘనుడు- చక్కగ జెన్నపురంబుచేరెగా ॥

కం॥ నిరతము పూజింతునుమది ।
మరువేర్ధవనంబులాది కుసుమంబులతో
పరిమళిపోగయును గంధము ।
వరుసను శ్రీ వేంకటాద్రి వనజపదంబుల్ ॥

(సీసమాలిక.)

1. శ్రీవేంకటాద్రులన్ చెలగునామముతోడ శ్రీకంచివరదుని సేవజేయ ।
2. చున్నట్టితిరిస్వామి మందు భక్తాగ్రణి వైరముడిధరింప వాంఛగలిగె ।
3. చేయించుమాయని జెప్పగానేలేచి చెన్నారు చెన్నపట్టణముజొచ్చి ।
4. కడుభక్తినుంచియు ఘనవైరముడియును కరకంఠసుతునకు గాసొనర్చి ।
5. ఉభయనాంచార్లకు నుత్తమమైనట్టి వైరముడులురెండు వాంఛజేసి ।
6. పుష్పకైంకర్యముల్ పాలుపొంగనొనరించి పురినుండు దివ్యదేశములయందు
7. జీర్ణించియున్నట్టి జేజేల స్థానముల్ చెన్నొంద యుద్ధారణంబుజేసి ।
8. వేదాధ్యయనపాఠశాలవిప్రాళికై మోదమందగజేసి ముఖ్యమైన ।
9. ద్వాదశిపారణ ధన్యులౌవిప్రులకనుగుణ్యముగజేసి కరముభక్తి ।
10. ప్రతిదినంబును రెండు పళ్లక్షీరంబులు పక్వంబుగారాత్రి పదియురెండు ।
11. ఘంటలయందును గజరక్షకునకును గాంభీర్యతాయార్ల కర్పణంబు ।
12. జేసియువాసనల్ చెలగుకస్తూరిపట్టు చందనకైంకర్య సమితిజరిపి ।
13. దీపప్రకాశులౌ దివ్యపెరుమాళ్లకు దినదినారాధన తీర్చుకొఱకు ।
14. దూశిమామందూర తోరంపుభూముల యయిదువేలకుదీసి యందువచ్చు ।
15. పైకంబులనుగొని పగలురాత్రులకును కైంకర్యములుజేయగానొనర్చి ।
16. యీరీతి వరదుని కివియెల్ల నర్పించి స్వస్థతనిద్రించు సమయమునను ।
17. శంఖుచక్రముగదా శార్ఙ్గఖడ్గముదాల్చి సర్వాభరణ భూషితాంగుడగుచు ।
18. ఖగరాజుపైనెక్కి ఘనభక్తుడౌ వేంకటాద్రినిజేరియు విమలచరిత ।
19. నీవుముందొకయతి నియతిదాల్చెదవంచు నేనెరుంగుదుగాన నిపుడెయేగి ।
20. దీక్షమైనట్టి నిశ్చలచిత్తుడౌ నాచార్యుకడకేగి యతనివేడి ।
21. పంచసంస్కార తత్పరుడవుగమ్మని సెలవిచ్చియేగెనా శ్రీధరుండు ।
22. అవలయోచించి అళ్ళగియవుణవాళ జియ్యార్లవద్దకు చయ్యనజని ।
23. వరదునియాజ్ఞను వారికంతయుజెల్పి పాదములకుమ్రొక్కి ప్రస్తుతింప ।
24. ఆచార్యులప్పుడే యట్లుకానిమ్మని సంస్కారములుజేసి చెవినిజెరి ।

25. అష్టాక్షరీమంత్ర మపుడుపదేశించి ఆజ్ఞయిచ్చెనపొమ్ము అతనికపుడు |
26. ననసేగి వరముని నతిభక్తి గొలుచుచు చొక్కినిద్రింపగా స్వప్నమందు |
27. కనకాంబరుండగు కావేటిరంగడు ఘనశేషశయనుండై కాంతితోడ |
28. ప్రత్యక్షమై వేంకటాద్రి ప్రక్కనుజేరి పావననాడు పాండియనుకొండె |
29. జేయించుమనియన చెలగుచు నప్పుడే చెన్నపట్టమునందు జేరియంత |
30. దినమొక్కటికిపది దివ్యరూప్యంబులు దొరికిన భక్షింతు దొరకకున్న |
31. భక్షింపననియూతా ప్రబలప్రతిజ్ఞను జేసియూన్నార్జించి శ్రేష్ఠమైన |
32. నవరత్నములుగొని నయముగాపాండియన్ కొండెజేయనునెంచి కూర్మితోడ |
33. కంసాలవానికి కరమొప్పగానిచ్చి చేయుమనవవాడు చెనటియగుచు |
34. నడునాయకపుపత్ని సహితుడై దొంగిలి వేరుపచ్చనుగూర్చి వెతకితేగ |
35. రంగనాయకుడప్పు రమ్యంపు పచ్చను చూరనున్నదియని మూపెకలలో |
36. యపుడె దిగ్గునలేచి యన్యులగుర్పక యూకాశిదాసింటి కరిగివారు |
37. కారిస్యుడైనయూ కంసాలవానిని కాంచిపచ్చనుజూపు కాంచవలెను |
38 మంచిపచ్చనుదాచి మాందాళిపచ్చను మాపియుదేపచ్చ చూడుమనగ |
39. యపుడు దిగ్గునలేచి యూచూరజొక్కిన పచ్చనెత్తుకజూపె పరిజనులకు |
40. వారుకంసాలిని వహలక దూషించ పామ్ముల్ బట్టుక భయముతోడ |
41. నానేరములుగాచి నన్ను మన్నించుడీ నయగుణులారయ జ్ఞానినైతి |
42. నననపరాధ మేర్పరచియూ ముచ్చును నాజ్ఞయిచ్చియుకొండె నయతరముగ |
43. చేయించుకొని చెన్న-పురియొల్ల మేళతా-ళములతో మెరవణీ మెచ్చజేసి |
44. ఆపాండియన్ కొండె అచ్చటికి గొంపోయి ఆదిరంగని కర్పణంబొనర్చి |
45. చెన్నగునుభయ నాంచార్లకు రత్నాలు పొదిగించి జతకిరీటములుజేసి |
46. అర్పించికైంకర్య మాదిగా నొనరించి అవనిసద్భక్తులానందమొంప |
47. అనిశయందున అమరనుతుండగు రంగనాధుడు స్వప్నమందుజేరి |
48. మహితాస్తుడానాడు మకరకంఠియొనర్పు మనిజెప్పిమరుగైన మాత్రిలోన |
49. చెన్నపట్టమునందు చెతురత తోడను శ్రేష్ఠముగానది జేయుచుండ |
50. నెల్లూరిరంగని నేమనమూగానె దివ్యవిమానంబు తేజరిలగ |
51. పైడిగిల్టొనరించి పంచకలశంబులబాగావిమానంబుపైనమర్చి |
52. బ్రహ్మోత్సవముజేసి ప్రబలమాతదిరూరాధనల విప్రాళికిడగనొనర్చి |
53. నెల్లూరిరంగనినేత్రోత్సవంబుగా వీక్షించిపాదాబ్జములకుమ్రొక్కి |
54. చెన్నపట్టమునకు చయ్యనజనుదెంచి నిద్రించునట్టిమూ నిమిషమందు |
55. తిరువడందనునుండు తేజోన్మయుండగు నిత్యకల్యాణుండు నేగుదెంచి |

56. భక్తాగ్రగణ్యనా భవ్యవిమానంబు శిథిలమయ్యె నయ్యయో కీర్తిసాంద్ర।
57. చేయించుమనియాజ్ఞ జేసినయంతనే వేంకటాద్రులు వెళ్లనేగలేచి।
58. తిరువడందెకునేగి దివ్యవిమానంబు నూతనంబుగజేసె నొప్పునట్లు।
59. చూచెడువారలా శోభగును మెచ్చుచు వేంకటాద్రులకీర్తి వేవిధములు।
60. పొగడుచునుండగా పొలుపొంద భక్తుండు మహాబలిపురమును మమతతోడ।
61. దర్శింపవలెనని ధన్యుడచ్చటనేగి స్థలశైనపెరుమాళ్ల దాపుజేరి।
62. నుతులువేయునుజేసి నొప్పారుతీర్థప్రసాదముల్ గొనియాలయంబులోని
63. సర్వాఖిలములనెల్ల చక్కగాశోధించి మకరకంఠిని దలచి మాన్యుడపుడు।
64. చెన్నపట్టమునకు చేరివేగముతోనె చెన్నుగకంఠిని చేతబూని।
65. అద్దపుపెట్టెలో ననువగానుంచి మేళతాళధ్వనుల్ మిన్నుచెలగ।
66. పట్టమంతయుజుట్టి పరమేష్ఠిజనకుడా శ్రీరంగనాథుని చేరబోయి।
67. మకరకంఠినినొక్క మందసంబుననుంచి భద్రంబుగానందు వదిలపరచి।
68. బహుపరిజనములు బాటసారులుజేరి పట్టముల్ పరగణాల్ భద్రముగను।
69. దాటిశ్రీరంగని దాతదగ్గరజేరి దర్శించికీర్తనల్ తగనొనర్చి।
70. మకరకంఠియురంగ మహితునకర్పించి శ్రీరంగనాయకిజెప్పినట్లు।
71. రత్నముల్ చెక్కిన రాజముడియొనర్చి తిరుపళాతురయను దివ్యమైన।
72. గ్రామంబు నందున్న గంభీర భూముల నైకొని యటవచ్చు ఘనధనమును।
73. సంధ్యకాలమునందు సాయుజ్యరంగని సత్క్షేత్రమా సన్నిధానమందు।
74. తిరుమాల్ వడలు అప్పం తిరుపణ్యారంబులు దినదినమర్పింత్రు దేవునికిని।
75. బహుకాలముగనుండి ప్రబలశ్రీరంగని రాణికిప్రతిదిన రాత్రియందు।
76. లవణరాహిత్యమా లభ్యాన్నమిడుచుండ గని వేంకటాద్రులు కళవళబడి।
77. ధర్మకర్తయు మొదల్ ధన్యాత్ముకులయిది మేరగాదని దెల్పి మెచ్చునట్టి।
78. సట్ట్యరవణసాదం-స్వామికియిడునట్లు తాయార్లకిడుటయు తగినదనిన।
79. అచ్చటనున్నయా యఖిలజనంబులు- యానందమొందుచు అపుడె తమదు।
80. సన్నిధిలెక్క-లో సమకూర్చివ్రాసిరి శాశ్వతముగనిది జరుగునట్లు।
81. దెల్పిజరిగించిన దేశికోత్తమునకు • దివ్యదేశములెల్ల తిరిగిచూడ।
82. నత్యాశజనియించ-నానాటినిళియందు రంగనాథునిజేరి రమ్యముగను।
83. ఓదేవ-దేవేశ యోకృపాజలనిధే- యొకమన్వి-యడిగెదను-త్యాతృతోడ।
84. ఊపిరున్నంతలో నొగిదివ్యదేశముల్ జూడవాజ్ఞయొసంగు సుస్థిరముగ।
85. యనుచు నంజలిజేసి యాత్తరిగొడబాసి వేంకటాద్రులుజనిరి వేగనపుడు।
86. తిరుకోవలూరాది దివ్యదేశంబులు అళ్వారుసన్నిధు లన్నివరుస।
87. సరిగిసేవించుచు నానందమొందుచు తిరుమాలిరుంశోలై తీవ్రముగను।

88. చేరి కళ్ళేరగరు చరణారవిందముల్ సేవించి గొన్నాళ్లు చిత్తములర ।
89. నాదివ్యదేశవు యుగణిత స్వర్ణవిమానంబుఖిలమైన మహితభక్తి ।
90. శ్రీమంతులగువారి చేరియాచించియు వారిచ్చుధనముల బాటముగను ।
91. నాయూరనుండిన యధికారివద్దను చేర్పుచునుండెనా శ్రేష్ఠుడపుడు ।
92. ఆవిమానము చేయ నారంభమును జేసి లెక్కజూపగ గొంత తక్కువైన ।
93. తక్కువద్రవ్యంబు తెమ్మని యడుగగా వేంకటాగ్రులను వా డెంచమండ ।
94. అపహాస్యములు జేసి యట్టెయూషించిన నయ్యగారికి గోపమగ్గలముగ ।
95. సత్యార్థమనిరొంచి । సమయార్పితిని గాని స్వామిసొత్తపహరించుపనియొరుగ ।
96. అపహరించియు నన్ను । హాస్యమాడితివిగా నీయింట పడుపిడ్గు నిమిషమునను ।
97. అనిబల్కి తిరుగగా నట్టె దుర్భావ్యంబు । నంమనాతనియింట నశనిబడియె ।
98. నాపద లెవ్వరి నందకుండగబోయె నపుడు కీర్తించిరి యయ్యగార్ని ।
99. నావిమానముజేసి యమరులు మెచ్చగా-నత్యున్నతంబైన యట్టిదాని ।
100. కాంచన మయముగా ఖద్యోతనుని ధిక్కరించి తేజముమింట మించిప్రాక ।
101. చేయించి బుధవరుల్ చిత్తంబు వికసింప జూచువారలకు సంభ్రమజనింప ।
102. కళ్లెరగము కిట్టి ఘనవిమానంబును చేసిసత్కీర్తులు జెందిపిదప ।
103. శ్రీరంగనాథుని సేవింపమదినెంచి తత్క్షణంబున రంగధామమరిగి ।
104. శ్రీరంగనారాయణ జియ్యర్లయాజ్ఞచే శాశ్వతపరమహంస స్వరూపు ।
105. రమ్యులితిర్వేంకట రామానుజ జియ్య-రను నామము వహించి రమ్యమైన ।
106. కాషాయము త్రిదండం కరముప్పగధరించి కనకాంబరుని సేవ-క్రమముగాను ।
107. చేయుచుండినయట్టి జేజేలసమునకు ప్రియశిష్యుడౌ పైడిపాలగోత్రు ।
108. పుష్పాలరామదాస్ భువినెన్న సక్కుబాయ్ పుణ్యచరిత్రంబు పూర్తిగాను ।
109. శార్దూలవృత్తముల్ చదిగల్గి జెప్పితి శబ్దలక్షణములకు సరణినెరుగ ।
110. అమరనిఘంటువుల । న్నమరజూడగలేదు శాస్త్రవ్యాకరణముల్ చదవలేదు ।
111. చందస్సులక్షణాల్ చర్చింపగాలేదు నవరసాలంకార న్యాయమెరుగ ।
112. ధ్యానమంతయనునా దాశరథిని జేర్చి దాసులపాదముల్ తలనుదాల్చి ।
113. నట్టిన కవి వరు-లాపండితులుగూడి తప్పులెంచక మిగుల తాల్మితోడ ।

(పంచపాదిగీతము.)

తప్పులుండినదిద్దినా తప్పుగాది
పూజ్యనగజేసి భువిననీ పుణ్యచరిత ।
నెంతకాలము చంద్రసూర్యాదులుందు
రంతకాలమునుండనాశీర్వదింతు
రనుచు శేల్వాద్రి ప్రముక్కద యనఘులార ॥

కం॥ శ్రీవేంకటాద్రిజియ్యరు సేవకుడను॥శిష్యవరుడ చిఱుతనుతన్నుం । గావనుకరుణానిధియిటు॥ రావేపుష్పాలరామ రాఘవనామా॥

ఆ-వె॥ నాగశయననన్ను నాదరించకయున్న।
భాగవతులముందు పట్టియాడ్చి।
వేగనాదుమొఱలు వినుపింతు పుష్పాల
రామదాసవినుతరమ్యనామ॥

కం॥ హరిహరియని నినుబిలిచితి।విరబిరనను బ్రోవనీకుబిగువా।తగువా।
పరిపరి విధముల వేడితి।మురహరి పుష్పాలరామ మోదితనామా।

శా॥ ఎన్నో మార్గములన్ నినున్ గనుటకై యిందాక నే జూచితిన్ ।
గన్నంవేసెడు దొంగకైన మిగులన్ కారాని దొంగైతివే ।
మున్నే గోపికలందరు న్నుడివిన న్మార్గుండవై గొల్చిరిన్ ।
పున్నెంబౌనిక నన్నుబ్రోవు విఠలా పుష్పాలరామప్రభో ॥

(కీర్తన) రాగం నాదనామక్రియ ఆది.

ప॥ హరినారాయణ గోవిందాయను అచ్యుతనామమిఠాయీ

అ॥ హరవిధిసురమును లనుభవించున-త్యద్భుతమైనమిఠాయీ॥శ్రీహరి॥

చ॥ ఆదిశేషుడును నార్యకోటులును నారసి దిన్నమిఠాయీ ।
సాధుసజ్జనులందరు సతతంబును సన్నుతించుమిఠాయీ॥ శ్రీహరి॥
పంచామృతమును పనసతొళలకును పక్వమైనమిఠాయీ।
యెంచరానిసం చితకర్మములను ద్రుంచివేయుమిఠాయీ॥ శ్రీహరి॥
మనుమాంధాతలు మహరుషులును మన సారభుజించుమిఠాయీ
ఘనులొగోర కుంభారుదాసులను కడతేర్చినమిఠాయీ॥ శ్రీహరి॥
శుకనారద భీష్మాదులు తినిబహు-చొక్కు-చునుందుమిఠాయీ।
సుక జననముగా నియ్యకజేయును వికసితమైనమిఠాయీ॥ శ్రీహరి॥
భరత శౌనకా పరిక్షిత్తులిల బాగుగదినిన మిఠాయీ ।
వరవాల్మీక వసిష్ఠ పరాశరు లిరవుగదిన్న మిఠాయీ॥ శ్రీహరి॥
వ్యాసకౌసికా గస్త్య గౌతములు వాంఛించినమిఠాయీ ।
దాసహృదయములనాశరహితమై।వాసముసేయుమిఠాయీ॥శ్రీహరి॥
పుండరీకబలి విభీషణాదులు పొగడుచునుందుమిఠాయీ ।
కొండవీటిజంగము పార్వతికిని కూర్మినొసగినమిఠాయీ॥ శ్రీహరి॥

హనుమక స్యపాం బరీషవరులకు నతిప్రియమైనమితాయీ ।
జనకచక్రవర్తియు జయదేవులు జయమొందినమితాయీ॥ శ్రీహరి॥
సనత్కుమారులు ప్రహ్లాదుండును సదాభుజించుమితాయీ ।
మునురుక్మాంగద కు చేలాదులు పెనగొనిదిన్నమితాయీ॥శ్రీహరి॥
కలిహాతక ర్మాబాయ్-మీరాబాయిముక్తా-బాయిభుజించుమితాయీ।
జ్వలితకీర్తిజనాబాయి సక్కుబాయి సన్నుతించుమితాయీ॥శ్రీహరి॥
అండ పిండ బ్రహ్మాండంబులకా ధారమైనమితాయీ ।
నిండుభక్తితో జడభరతుడుమును నెమ్మిగదిన్నమితాయీ॥శ్రీహరి॥
ధరపుష్పాలరామ దాసులనందరిని దరిజేర్చగలమితాయీ ।
స్థిరమతి నమ్మిన భక్తులకిష్ట సిద్ధిమైనమితాయీ॥ శ్రీహరినారాయణ॥

కం॥ రామాయని నేబిలచిన నేమీయనిబలుకరాద యిదిమర్యాదా
కామ జనకయికవాదా స్వామీపుష్పాలరామ శాశ్వతనామా॥

శా॥ పంద్రాధీశుని పాదపద్మములుచే బాగన్బట్టిమాలింగనం ।
నిండారంగు జేసివేడుకొనుచున్ నిత్యంబుసేవించగా ।
చెందున్ పాపములన్నియు న్నిజముగా చర్చింపనింకేలనే ।
నుండన్నీకు భయంబులే దనెడుమో పుష్పాలరామప్రభో ।

(కీర్తన) హిందుస్తాని కాపిరాగం - ఆది.

ప॥ రామా రామ-రామా యోసీతా రామా॥ దివ్య-
అ॥ నామా నతజన ప్రేమా నన్నేలుమా॥ రామా॥ (1)
చ॥ నమ్మి-నానిటు రమ్మి-భవములజిమ్మి ।
నన్నేలు కొమ్మి కోర్కెలిమ్మి॥ రామా॥ (2)
నాథా యికను నామీదా నీదయ రాదా ।
నినునమ్మ లేదా మర్యాదా॥ రామ॥ (3)
ఏలా యీచల మేలా పు-ష్పాలా ।
రామదాసుని-నేల యీవేళా॥ రామా॥ (4)

శా॥ ఏపాపంబులు జేసినానో మునునే నీకష్టముల్ జెందగా ।
నాఫాలంబున వ్రాలుయిట్టులగుట న్నంచాత్మజావిఠ్ఠలా ।
కాపాడంగల వాడవీ వనుచునే-కాంక్షన్ నిన్నుంగొల్చితిన్
భూపాలాగ్రణి నన్ను బ్రోవు-కరుణన్ పుష్పాలరామప్రభో॥

శా॥ యెంతో వేడుక జూడనాయెనుగదా యీజ్ఞాన దేవేశ్వరుల్ ।
వింతౌదున్నను భూజనుల్ బొగడగా-వేదంబు జెప్పించెగా।
యంతేగాకొక సిద్ధవర్యునెదుట-నాగోడనిడ్పించెనీ ।
పొంతజేరితి విఠ్ఠలా యరుదెరో పుష్పాలరామప్రభో।

(కీర్తన) కమాసురాగం - ఆది.

ప॥ ఏమయ్యా-రామయ్యా-న-న్నేలను-నీవిటు-రావయ్యా ॥

అ॥ తామసించిన।విన్నయ్యా-తడవేలను।బ్రోవవయ్యా॥ (1)

చ॥ ఎంతనీ వినుతింతూ-యెవ్వరినే। వే-డను-ధరనూ।
సంత-రింపక-నినువిడనూ।యిది-సమయమునను గా-వగవలెనూ-ఇది-ఏ॥

శోధనా-సేయకుమీ-నాథానాయడ-తప్పేమీ।
శ్రీధర న్యాయము గాదు సుమీ । అతి
శీఘ్రముగానీ।విటు రమ్మీ యిగి-ఏమయ్యా ॥ (3)

చాలునూ చాలునూ చలముజేసిన తాళనూ ।
పు-ష్పాల-రామ దాసుడనూ । నను
పాలింపకనిను పోనివనూ- యిది-ఏమయ్యా ॥ (4)

కం॥ ధరణీసురనుత నీశ్రీ-చరణాంబుజ యుగళరేణు సంస్పర్శమునా
దురితముల బారదోలును ధరపై పుష్పాలరామ- తారకనామా॥

జావళి పో-పొమ్మనే పొమ్మనే భామలొవాని అనుయీ వర్ణమట్టుగా.

(జావళి) కమాసురాగము-ఆది.

ప॥ రారా పండారినాథా రాధా వినోదా॥ రారా॥

అ॥ మారజనకవాదా మహిలోనా ప్రాణనాథా॥ రారా॥ (1)

చ॥ ఘనకాంచనచేల- ఖగగమన గోపాల- మనివి-విని।శ్రీలోల।
మరువకుమీవేళ-రారా॥ పండ్హారినాథా॥ (2)

చ॥ మోసబుత్సకు।శ్రీశ మునిహృదయని వాస రాకు ।
దుఃఖవినాశ దరిజేర్చ జగదీశ-రారాపండారి ॥ (3)
శ్రీశ పుష్పాలరామ దాస వినుతనామ ॥
దాసదాసుడ సుమ జరిజేర్చు ముఖసోమ-రారా పండారి ॥ (4)

శా॥ రక్షా-మాధవ రాముఁరాంతకహారీ రాపాండురంగాదయన్ ।
యిక్షా-కోరిన కోర్కెలెల్ల నిపుడే-యీకున్న నియ్యానసే ।
మిక్షునల్గురిలోన నీడ్చియునునే నీమానముల్ దీయుదుర్ ।
బొమ్మన్ రక్షణజేయలేదె తొలినో-పుష్పాలరామప్రభో ॥

శా॥ పాషాణంబైయున్న గౌతమసతిన్ పాదంబులన్ మోపియున్ ।
నీసారూప్యము జూపిబ్రోచితివిగా-నిన్నేను ప్రార్థించగా ।
శ్రీశాయింతటి క్రూరమా కఠినుడా చితంబునన్ దోచదా ।
దాసా సర్వేశ్వర రావె బ్రోవ కరుణన్ పుష్పాలరామప్రభో।

(జావళి) యేమిసేతు యెటులసైతు మరులుతాళలేనురా సామీ ,
అను వర్ణమట్టుగా- కమాసు (జావళి) రూపకతాళం.

ప॥ స్వామిపాండు-రంగనాథా- సా-మా-గా-నావినోదా-స్వామి (1)
అ॥ యేమితోచ-దేమిసేతు-నెటుసహింతు-నికమీదు-స్వామీ॥ (2)
చ॥ పన్నగా-శయనసుప్ర-సన్న-చం-ద్రా। వదన-నా-విన్నపమూ। వినా
కున్నావిడువానిన్ విశ్వమునా॥ స్వామి పాండు (3)
సుంతైన నీ-దయరాదా-సుందారా మృదుపాదా యెంతవేడినవాదా
యే-మా-నా-న్రూ-మర్యాదా- స్వామిపాండురంగనాథా॥ (4)
నామొఱవినీ-పుష్పాల-రామదాసునీ-యీవేళ-ప్రేమతో-రక్షించు
శీల-తామసింప।కా-గోపాల॥ స్వామిపాండు-రంనాథా॥ (5)

శా॥ మంకేలాయిక-వేంకటాద్రులకునీ। మర్మంబులంచెల్పగా-
శంకన్ జెందుదువంచు-జింతిలుచునే। జెప్పంగలేకుండనీ-
బింకంబుల్ తగజేయనీకుఁదగునే। బీభత్సమిత్రాయికన్-
పొంకంబొగద।గాచినన్-న్విఠలయో-పుష్పాలరామప్రభో ॥

కం॥ ఏమోవీడొనరించ। బోవుననుచు।న్నే మాటనీ-వుండకే
నామీదన్ గృపయుంచితే । సరియిక-న్నారాయణా-విఠ్ఠలా
సామాన్యుండట వేంకటాద్రిగురు। స్వాముల్నినున్నీడ్చియా
భూమీశుల్ గన।బుద్ధిచెప్పనుగదా-పుష్పాలరామప్రభో॥

శా॥ నాశిష్యుండిత।డంతరంగముననీ। న్నానాటికిన్గొల్వగా
గాసింబెట్టుట-నీకునీతియవునా - కారుణ్యవంతుడవై

యాశుండై యిటుజేయనీకు-దగునే। నిందాకనేనోర్చితిగా
నోర్పిచింపందగునంచునిన్ను। నడుగుదీ-పుష్పాలరామప్రభో॥

(కీర్తన) సామరాగం-చాపు.

స్వామిశ్రీపం-ఢరీనాథా-సామగా-నవినోదా- కామజనకా-కావాగ
రాదా-నా-ప్రాణ-నాథా। మోమయినజూ-పవూ-శ్రీనాథా॥స్వామిశ్రీ,
రాధాశ్రీరు-క్మిణీనాథా మాధవా-హరిగోవిందా-ఆదరించు-మంబుజ
పాదా-పం।డరీనాథా బాధదీర్చ-నాతోనువాదా॥ స్వామిశ్రీ, (2)
యోగిమా-నసా-సదనా భోగిభో-గ-శ।యనాయేగతిజే-సెదవో-నేగా
త్వా,శ్రీమ-న్నారాయణా- సాగిటురా-రా-చంద్ర- వదనా-స్వామిశ్రీ, (3)
తామరాకూ-పైసీనీరూ-తల్లడిల్లు-నట్టితీరూ, భూమినీబాధ-బడా-కల
మారూ-స్వామినక్కవేరూ-సేయకబ్రో-వ-ట-కె-వ్వారూ-స్వామిశ్రీ,
సామజపా-లా-జా-గేలా-చాలనష్మ-న-పు-ష్పాలా- రామదాసుని-
రక్షించవేలా,వో-రంగా। ఈవేళా-రష్మురా-జసా-మింకేలా॥స్వామిశ్రీ॥

కం॥నరహరి-నననికబ్రోచుట-కరమరసేయంగనేల-నావృతనసుచుగా।
గరమునిను-దినమువేడెద-మఱువకు-పు-ష్పాలరామ-మానితరామా॥

చం॥ పరమ-పతివ్రతా-మణియు-భర్తను-దైవమటంచు,నెంచియే। సర
గునగొల్చునో-యటుల-స్వామియు సద్గురు-వీవటంచునే। స్థిరమ
తిగొల్చుచుందునతి। తీవ్రముగానను-బ్రోవవయ్యయో।వరకరుణా
కరా।సుగుణ-వర్ణిత పుష్పాల-రామరాఘవా॥

యెమునాకల్యాణి (కీర్తన)తిశ్రలఘువు తాళం.

ప॥ పాండురంగా-పలుకవే భవ-హరణ-హరణ-హరణ-హరణ॥పాండు॥

అ॥పాండవపరి-పాల।యికను।తాండవమూర్తి-దయజూడునను-
ధరను-ధరను-ధరను-ధరను॥ పాం॥ (1)

నారదాది-వినుతపాదా- పారాయణ నాతోవాద-వరద- వరద
వరద-వరద॥ పాం॥ (2)

సామగాన-శ్రవణలోల - సమయమిదియే- బ్రోవవేల- విమల-
విమల-విమల-విమల॥ పాండు॥ (3)

కామ-జన,కా,పుష్పాల-రామదాసుతో-వాదేల-యీవేళ-యీ
వేళ,యీవేళ-యీవేళ॥పాండురంగా,పలుకవే॥ (4)

కం॥ నిన్నే నమ్మినవాడను-బన్నగశయ।నామదీయ-బాధలనడపగ।
దిన్నగనిటురమ్మామునిసన్నుత-పుష్పాలరామ- శాశ్వతనామా॥

కం॥ హీనులగొల్వగజాలను-మానుగనిను-నమ్మినాను- మాధవరామా।
నేనెటులోర్తును-శ్రమలను- దీనుడపు-ష్పాలరామ-దీపితనామా॥

శా॥ కడుబాలత్వమునన్ - ధ్రువుండుగనెసన్ । కైవల్యమున్ జెందెగా
ఇడుముల్ జెందుచు-వెంకటాద్రిజయరుల్।యిష్టుండ యొన్ మీకుయే
తడవున్ లేకనె-చంద్రగోరకులును-ష్టార్థంబులున్ జెంది రే-
యుదురా-జాతు హే-విఠ్ఠలా-యనిగదా-పుష్పాలరామప్రభో॥

జంఝూటి నొండిచిందు (కీర్తన) యేకతాళం.

ప॥ పండరి।పురనాథా। నీ। దండజేరితిని వే-దండవరదా॥

అ॥ దండిదాతవుగాదా।యమ। దండనబాపుమీ।ధరమీదా॥ పం ॥ (1)

చ॥పాండవ।కులతరణా।బ్రహ్మాండచరాచర-భవహరణా। తాండవ
శ్రీకృష్ణా।మా।ర్తాండతేజ-మం-దరధరణా॥ పండరి॥ (2)

మనవి-వినవదేరా।దివ్య।మణిమయజ్వలితా-మకుటధరా వననిధి
గంభీరా నీదు-వనజచరణసేవ వరములీరా॥పండరిపురనాథా। (3)

ఘనమేఘసంకాశా। దివ్య। కనకవసనశ్రీ కమలేశా దనుజాధిప
నాశా।నీ।దయజూడుము।దశవిధవేషా॥ పండరి॥ (4)

ధొరయా-పరంధామా।యీ।ధరనుపుష్పాలరామ- దాసునేలు
మా-సురనుతముఖసోమా శ్రీ-కరుణాకర కౌ- రవభీమా॥ పండరిపుర
నాథా॥ (5)

శా॥ సనకాదుల్-జయదేవచిద్ఘనులునా-సామంతరాజ్-నాందేవ్।
ఘనఖట్వాంగు-లజామిళుల్-గుహుడునో- కంసారి హే-విఠ్ఠలా।
నిను సేవించిగదా-పరంబుగని రే-నీకూర్మదాసాదులున్।
పునరావృత్తులు-లేక-మానుననియొ- పుష్పాలరామప్రభో॥

కం॥ నాదుపుట్టుపులను-నలువక్రైనగణింప । సాధ్యగాని యేల। రవ్వాభువిని
నీదురూపు।జూపునిర్మలపుష్పాలరామ।సుగుణధామ। రమ్యనామా॥

శా॥ జాలంబించుక। చేయకే। జమునముల్। జాలాక్రాంత నోప్రేమనీ।
పాలన్ జేరితి। నిక్కలా యికఫనుల్ పాలించకున్నానితే।
ఆలంబున్ తగజేర్చి నీదు చక్కన్ యన్యాయమార్గంబులున్।
వేల్ దెల్పెద వారు వారు వినవే పుష్పాలరామప్రభో॥

శా॥ చాటించెన్ శ్రుతులెల్ల నైనమనుచున్ సర్వేష్టదాయుండియున్।
కాతిన్యాత్మసుజ్ఞతివే కనటివె కాలానుసార బుగా।
నీటన్ముంచిన బాలము జీనని ... నే తీ గ్రహా।
పాటుంన్ పట్టక నన్ను గావ ... పుష్పాల రామ ప్రభో॥

జా॥ షా - పో - వే ... ...

బ్యాగు రాగము (జావళి) మిశ్రజాతి తాళము.

ప॥ స్వామీపాం।డురం గా।స్వామి పాం।డురం గా స్వామీ పాం। డురం
గా।శు-భాం।గా॥ స్వామి॥

అ॥ ఏమి-సేయుదు-నిక్కా। యెగ్గ।లోకనాయకా। రక్షిమ-రువకా।రక్షి
మ।రువకా।రక్షి మ। రువకా-శు।భాం।గా॥ స్వామి॥ (1)

చ॥ నీలవర్ణ నే - నిను-నిజముగ-నమ్మినాను-పాలించు మికను-పాలిం
చు-మికను పాలించు-మికను। శు భాం।గా। స్వామి॥ (2)

హింస-కోర్వగజాల యీశ్వర-చేసీ వేళ కంసారి-నన్నేల। కంసా
రీ-నన్నేల।కంసారీ-నన్నేల।శు।భాం।గా॥ • స్వామి॥ (3)

శ్రీశ - పుష్పాలరామ దాసవినుతనా ... మోసము-చ్చకుమా -
మోసము-చ్చకుమా మోసము-చ్చకుమా శు భాం।గా॥ స్వామి॥ (4)

శా॥ వాంఛన్ త్యాగయయున్ సువర్ణములునీ వాస్తైరిసంతోషయున్।
కాంచెన్ కేశవస్వామినీ దయనుస త్కారుణ్య శ్రీవిస్ఫలా।
యొంచ్చంగా మయినావలీ యమృతరా। వెన్నంగ జాలందరుల్।
వాంచే నిక్కగానియాడిరే। యిహ్మాసునన్ పుష్పాలరామప్రభో॥

శా॥ నన్నేలా కరుణించవుండెవవోయీ న్యాయంబు నీకేసగున్।
మున్నే-వారణనాథు పాండుసుతులన్। ముఖ్యుండవామీళునిన్।
చెన్నారందగ బ్రోచినావనుచునీ చెంతన్ దగన్ జేరితిన్।
పున్నెంబౌనిక నన్ను బ్రోవు వితలా పుష్పాలరామప్రభో॥

జా॥ భీకయాలనే। వానితో న్నుయింటుముఖ।చాలునే-అనువర్ణమట్టుగా

రాగము జంఝూటి (జావళి) చాపుతాళము.

ప॥ ననుగావరా పాండురంగా నినునమ్మున్న నే నీధరా॥ నను॥ (1)
అ॥ మునుభక్తులబ్రోచినధీరా।నా-ముందిటు రారవో-శ్రీధరా॥నను॥ 2)
చ॥ పంకజవదళనయనా శంకరప్రియ చం-ద్రావదనా॥ నను॥ (3)
ఘనమగు కాంచనచేలా।నా।మనవ్విని।వినిరా-యీవేళా॥నను॥(4)
ఆగమనుత అం-బుజనేత్రా-న-న్నెగతిజేశెవో నెరుగనురా॥న॥5)
సామజపాల పుష్పాల రామదాసుతో రంపేలా॥ నను॥ (6)

శా॥ యీపై జెప్పిన యట్టిభక్తులవలె న్నేగానయో।విఠ్ఠలా।
యేపాపంబులు జేశినానునుచున న్నిట్లారడి స్బెట్టెదో।
నీపాదాంబుజముల్ సదాగొల్చితిన్ నీతిన్ విచారించిన్ ।
భూపాపక్షయ చూడరాదె కరుణన్ పుష్పాలరామప్రభో॥
శా॥ పాకారిస్తుత విఠ్ఠలా పరమప్రావీణ్యుల్ ఘనుల్ నామదేవ్।
రాకాబాయియు।నే కచిత్రజనబాయు రామ।దాసాదులున్।
చొకామీళను సేననావియునునా సత్యాత్మునాబాజియున్।
భూకామాయనివేడ బ్రోచితివిగా పుష్పాలరామప్రభో॥

ఇన్నాళ్లవలెగాదే - అనుజావళి వర్ణమట్టుగా.

రాగము - నాధనామక్రియ (జావళి) యేకతాళము.

ప॥ ఈబాధ।కట్లోర్తునూ। యీశ్వర నేనూ। యీభువిలోనూ। యీ
బాధకట్లోర్తునూ॥ ఈ॥

అ॥ గోపాలప్రమొక్కెదను-కాపాడరారనను నీపాద।సాక్షిగను-నిజ
ముగతాళలేను॥ ఈ॥ (1)

చ॥ పంకజదళనయన- పన్నగవైరివాహన-యింకశోధింపతగునా -
యీయిలలోన- పొంకముతోడుతోనునా। సంకటముదీర్చుమన్నా-వెం
కటరమణనా-వెతదీర్చనురాకున్నా॥ ఈ॥ (2)

॥ పరమదయాళువనీ-భక్తులచేనేనువినీ శరణునేజొచ్చితినీ సంతరిం
తువనిపీ బిరుదేడనోగానీ- వరదకరుణమానీ తరుణమందునవినీ దరిజే
ర్చుఘటలేనీ॥ ఈ॥ (3)

ఆశతో పుష్పాలరామ దాసుని దరిచేర్పుము। మోసము సేయకు మోక్షదాయక వినుమ। కోసలపట్టణ రామ-కోర్కె దీర్పు పరంధామ-గాశి బెట్టుట-ఘనమ కాకుస్థకులసోమ॥ ఈ॥ (4)

శా॥ శ్రీరామాయని రామదాసుమతియున్ శ్రీవిఠ్ఠలాయంచునా।
ధారుండంచును రామరాజునుమహా ధన్యాత్మలోలింబరాజ్।
శ్రీరాధాపతియంచు సంతోబయును శ్రీశంకరబాపాజియున్।
బోరేనీపదముల్ గన్గొనిరిగదా పుష్పాలరామప్రభో॥

శా॥ క్రూరాత్ముండవటంచునే తెలియకన్ దూర్చి న్నుతుల్ చేయగా।
నారానాసరివారు నవ్వెదరుయీ యన్యాయముల్ గల్గునే।
శ్రీరాధామణితోడ జెప్పకొనినన్ శిక్షించెదన్ జూడుమా।
పోరామింతయు జేతుగా విఠలయో పుష్పాలరామప్రభో॥

జా॥ పా। పొమ్మనే। పొమ్మనే - అనువర్ణమట్టుగా పాడవలయును.

రాగము కమాసు (జావళి) ఆదితాళము.

ప॥ రారా। పండరినాథా। రాధావినోదా॥ రారా॥

అ॥ సారసదళపాద సామ గానవినోద॥ రారా॥ (1)

చ॥ ఏమిసేతునయ్యో బాధా కిట్లోర్తు భువిమీదా। స్వామిదీర్చగరాద। చాలావేదద॥ రారా॥ (2)

మకరకుండల భూషా మానిమ్మానసోల్లాసా - ఇకవాదేలను శ్రీశాయిభరా - జపోషా॥ రారా॥ (3)

నీలమేఘశరీరా నిగమగోచరధీరా జాలము సేయకురా జగతోద్ధారా॥ రారా॥ (4)

శ్రీశపుష్పాల రామ-దాసవినుతనామ మోసము సేయకుమ మోముజూపుమ॥ రారా పండరినాథా॥ (5)

(జావళి) వలచితే యింత। చలమేల। రారా। సామి అనువర్ణమట్టుగా

కమాసురాగము (జావళి) మద్యాదితాళము.

ప॥ పాండురంగా పక్షముతో పాలించుపశి। బాలుని నేడు॥ పాం॥

అ॥ ఛాంఛాళుం। తనకనన్న్ని సారసాక్ష। దయజూడు॥ పాం॥ (1)

చ॥ కోమలమేఘశరీరా కోటిమన్మదలంకారా। భామసము। సేయకుమా

తాళజాలనూ। యీబాధ నే। నీయుచో। నన్ను। బ్రోవరా॥ పా॥ (2)
ఈబాధ ఝుంగ। కోర్చ్యను। ఈశ్వరా। నేనూ యికనూ-నీ పాదాల
సాక్షిగానూ-। శ్రమలు। బడలేక। నిజముగా। జెప్పినానూ॥ పాం॥ (3)
దాసుడౌ పుష్పాలరామ-దాసుని దరిజేర్చ మోహముసేయా
బోకుమా। మోక్షదాయకా। విభుపా। మోహావ్ర। గంగధామా॥ పాం॥
శా॥ నీచిన్నిల్ విన। వేడుకై దాస్యనుగదా। స్త్రీకడకే। మందుముల్
జేచేతన్నల। పుండరీకు। కడకుల్। జేరంగవేరంగనిల్
వాచాకల్పలు। ఎల్ల యీక్షిలల్। పాడిప్వనందుండియుల్
బ్రోచేవాడవృశావె। భక్తజనులల్। బుష్పాలరామప్రభో॥
శా॥ శృంగారం సుమతీకభాకబులు నా। శిలాత్ముడై జేయరాం
రంగావిట్టలయన్న నన్హాగిసానార్ లాలూనకోజాఘనుల్
గంగన్గన్న గుఖవంతి పావ ఘనసూ। గాచన్న సజ్జన పాయ్
పొంగల్ రమ్మనగా నగా చితివిగా పుష్పాలరామప్రభో।

రాగము కమాస్ (జావళి) ఆది.

(జావళి) నినునమ్మినారా- నీరజానయన-అనుయీవర్ణమెట్టుగా.

ప॥ ఇటువేగ రారా ఈశ్వరా శ్రీధర ధీర॥ ఇటు॥ (1)
అ॥ యెటులోర్తు ధరా యేలరా వాదేవ వీర॥ ఇటు॥ (2)
చ॥ నీలమేఘ శ్యామ। నిజభక్త। కామ। ప్రేమ। సేలు బల భీమ
సెట్లోర్తు దైవామ రామ॥ ఇటు॥ (3)
అండజా వాహనా ఆదినారాయణ అన్న అండరా క్రన్నానా
ఆదరించు। మన్న। విన్న॥ ఇటు॥ (4)
స్వామి శ్రీ పుష్పాల రామదాస పాల తాళ। యేమి సేతునిలు। యె
ట్లోర్తూ ఈవేళ శీల॥ ఇటువేగరారా॥ (5)
కం॥ సురముని। సేవితస్వామీ। కగమబడుగ। భవము భాపి। కానవదేమీ।
నరహీనుడనక్షరమ్మీ సరగున పుష్పాలరామ సన్నుతనామా॥
శా॥ నాథా। నాసరి। వారిలోనను వన్యాయంబుగా జేశియా।
బాధల్ బెట్టుట చెల్లునా బుధజనుల్। భావింతురా విఠ్ఠలా।
ఏదోవల్ జనువాడ। నాదుమదియిం కెవ్వారలల్ వేడగా।
కోదోయు శమ। నాగతల విసుమా పుష్పాలరామప్రభో॥

వా॥ ఇందుముఖి వానికి మన-సిచ్చు లేదాయా అనుచర్లమట్టుగా,

బ్యాగురాగము- (జావళి) రూపకతాళము.

ప॥ సుందరశ్రీ॥ రాధా కృష్ణా॥ యిందురావేరా ప॥

అ॥ మందర గిరిధరా నాతో॥ మాటలాడరా మా॥ధవనాతో పోరా-వో॥

చ॥ వందనములు॥ జేశెదనో॥ విం॥ ఎదమీరా యెందుకు॥ యింత కోపము॥ యేలర ధీరా॥ వో॥ సుంధరాకారా॥ సుర ముని॥ మనోహారా॥ నా॥ యం చేమలుకరా॥ వో॥ సుందరశ్రీ॥ (2)

నీరజ దళ లోచనవో॥ నిగమ గోచరా॥ మూరజనక నేర మెన్నక నేనీవాడరా నా వరము లొసగరా నే నిను విడువనురా నెనరుంచు సుధీరా॥ వో॥ సుందరశ్రీ॥ (3)

ఎంత వేడుదు॥ యికనీమతి సుం॥ గైన కరుగ దా పంతము సే॥ యక నే పతి॥ బాలుడగాదా॥ పాలింపగ రాదా నాతోనిక వాదా నమ్మియుండ లేదా॥ వో॥ సుందరశ్రీ॥ (4)

మేరుసమగం॥ భీర నన్ను వేరు సేయక॥ ధారుణి పు॥ ష్పాలరామ దాస పోషకా॥ నా॥ మొఱ విను నాయకా॥ మోసాలిక సేయకా॥ మోక్షప్రదాయకా॥ వో॥ సుందరశ్రీరాధా॥ (5)

శా॥ ఎంచ్చంగా॥ దగునయ్యపెద్దల-నినుజా॥ న్నేమందు నా॥ గోపికల్ పంచాగ్నుల్ వలె మూరు బాణములచే బాధల్ మునుజెందిరో వంచా॥ దిక్కి-క లేరు॥ నీవెగతిరా వేయంచు బల్మాఅజా పొంచేయుంటివిగాక నిర్దయుడవై పుష్పాలరామప్రభో॥

శా॥ జన్మంబుల్ మఱి యెత్తలేను జగతిన్ సర్వేశ చాలింపుమా సన్మానింపగ నీదుపాదయుగముల్ తప్పింగనా కండ్లతో అన్మానంబును లేక జూపుమను చుజా అద్దేనిను వేడితిన్ ముజా ముజా బోయిన పోక లెన్నకుసుమీ పుష్పాలరామప్రభో॥

వా॥ ఇక రాతాలనే॥ వానితోను యిందు-ముఖ-చాలునే-అనుచర్లమట్టుగా,

రాగము జరిఝ్ఝూటి (జావళి) చాపుతాళము.

ప॥ ఏమిసేతునూ పాండురంగా యెటులోర్తునుయీ-బాధనూ॥ ఏ॥ (1)

అ॥ స్వామినేనూ జాలినానూ భూమిలోనిక బుట్టగలేనూ॥ ఏ॥ (2)

శా॥ సుంతైనన్ దయలేకపోయె-వితలా-సూనున్ దిగన్నాడనీ
పంతంబేల|ఖరాత్పరా-ప్రబలుడై-బాధింపగా-జెప్పునే|
వింతాయన్ గద-నాకుజూడగనునో-విశ్వాధిపానన్నునీ|
పొంతన్ జేర్చుము-పుణ్యగణ్య-నికనో-పుష్పాలరామప్రభో॥

జా॥ యిందుముఖి వానికి యను వర్ణమట్టుగా.

(జావళి) బ్యాగ్ రాగము - రూపక తాళము.

ప॥ సుందరా|ధా-మనోహరా- యిందురావేరా-నా-యందేమలు
కరా-భక్త-బృంద-మందారా-నీదు-యందము-జూపరా-ఓ॥ సుం॥ (1)

అ॥ వందనములు|జేసెదనో-విందు|వరమీరా-యెందుకు-యీ-చలము
శ్రీధరా-యదుకులవీరా-ఓ- మందరగిరిధరా- నాతో| మాట| లాడరా|
యీ|మర్మమేలరా-ఓ॥ సుం॥ (2)

చ॥ నీరజదళ|లోచన|ఓ|నిగమగోచరా| ఘోరభవా|వనకుఠారా|కోరి
యున్నారా|నాపై|కోపమేలరా|ఓ|మేరుసమధీరా| నీకు| మేరగాదురా|
ఓ॥ సుం॥ (3)

ఎంతవేడు|కున్న-నీమతిసుంత|కరుగదా| పంతము సేయకు- నే-
పశి-బాలుడగాడా- నను- పాలింప-రాదా- నా-తో- నిక-వాదా|నిను|
నమ్మి-యుండలేదా- ఓ॥ సుం॥ (4)

వారిధిశయనా| యికనాతో| వాదులాడకా| ధారుణి-పు|ష్పాల
రామ-దాసపోషకా-నీ-దయను-మరువకా-నీ-దరిజేరితిని కా|యాదవకు
లనాయకా- ఓ॥ సుందర॥ (5)

కం॥ నాకష్టము-దీర్చెడిధార-నీకం-టే-లేరు-లేదు-నిశ్చయముగ నన్|
జోకను-పాలన-జేయుము-శ్రీకర-పుష్పాల రామ-శ్రితజన- ప్రేమా॥

శా॥ తానీపా|యొకనాడు|క్షౌరమునకై|తత్వజ్ఞ|ధర్మాత్ముడా|
సేనాన్హ్వాని|పిల్వగా|నతడునీ|సేవన్|లిగన్|జేయుచున్|
రానేమజచినయవ్వదే|యతనివే|రక్షింపగా|పిల్లలా|
బూనన్|క్షౌరము|జేసివచ్చితివిగా|పుష్పాలరామప్రభో॥

హిందుస్తాని కాపి (ఇంద్రసభ వర్ణమట్టుగా) త్రిశ్రలఘువు.

ప॥ నారాయణా-నాతల వ్రాలు-నెవరికెరిగింతూ- నే- నెవరికెరిగింతూ॥

అ॥ పారావారగంభీర-నను పాలించు-మీప్రొద్దూ-శ్రీమన్॥ న్నా॥ (1)

చ॥ అఖిలభువనా-ధారుడని-నిన్నాశ్రయించితీ। నేనిన్నాశ్రయించితీ-యికనన్ పరిశోధింపకుముయీ-యిలలో-శ్రీపతీ। యికనన్-పరిశోధింపకుముయీ-యిలలో-శ్రీపతీ॥ శ్రీమన్నా॥ (2)

దాసపోషకుడనిననిన్-దోసిలొగ్గితీ- వినినన్-దోసిలొగ్గితీ। మోసబుచ్చ-మేరగాదు। శ్రీశయాశ్రితీ-నన్- మోసబుచ్చ- మేరగాదు-శ్రీశ-యాశ్రితీ॥ శ్రీమన్నా॥ (3)

సామగానశ్రవణలోల- స్వామిపుష్పాల- నా-స్వామి పుష్పాల-రామదాసుని- రక్షింపను- రమ్మియీవేళా- రామదాసుని- రక్షింపను-రమ్మి-యీవేళా॥ శ్రీమన్నా॥ (4)

శా॥ నీపోకుల్గను-నాకు తెల్లమైనన్-నన్ని వేఘనుండంటిగా।
నేపాటిందగ-జూడవై తవిగదా-హేవిఠ్ఠలా-పాహిమాం।
నీపాదంబులయాన-యింక-నినునే- సీడ్చిడ్చి-మెప్పించగా।
భూపా-యేమని-చెప్పబోదువోసుమీ-పుష్పాలరామప్రభో॥

కం॥ హరిశ్రీకృష్ణా-మాధవ-శరణాగతరక్షనిన్ను- శరణంటిని నే।
దురితాత్ముడ-బ్రోవుముసను- మఱువక-పుష్పాలరామ-మానితనామా॥

రామకృష్ణగోవింద నారాయణా అనువర్ణమట్టుగా.

హిందుస్తానికాపిరాగము (ఇంద్రసభవర్ణమట్టుగా) త్రిశ్రలఘువు.

ప॥ నారాయణా-నన్ను వేగ-నాదరించరా।

అ॥ నేరములెన్నబోకురా-నేనీవాడరా॥ శ్రీమన్నా॥ (1)

చ॥ మారజనక- మార్తి కహర- మరచుటమేరా- భారమనన్ను బ్రోవను-భక్తమందారా॥ శ్రీమన్నా॥ (2)

కరిమొఱవిని- క్రన్ననసేగి- కరుణించలేదా। పరిపరివిధములను వేడిన పలుకగరాదా॥ శ్రీమన్నా॥ (3)

మున్ను భక్తులబ్రోచినట్టి-మూర్తివిగావా-కన్నులతో-జూడవేను-కరుణనుదేవా॥ శ్రీమన్నా॥ (4)

గోలకొండ- నిలయునిన్నే- కోరివచ్చితి- బాలగో-పాల-భక్త-పాల-నీక్షితి॥ శ్రీమన్నా॥ (5)

సామగానశ్రవణలోల। స్వామిపుష్పాల। రామదాసునీయావేళా-
రక్షించుశీలా॥ శ్రీమన్నారాయణా॥ (6)

శా॥ రారావిఠ్ఠల।మంచివేళ।యిదిగో।రక్షింప వే।వేగమే।
భారంబేల।భరించెదో।వినుము నే।బాలుండ।మూర్ఖుండనన్ ।
జేరంగావగుగాక।నిర్దయుడవై। చేవీడగాచెల్లునే।
భూరామామణినాథ।బ్రోవవెనసుం।బుష్పాలరామప్రభో॥

కం॥సుంతైననుదయరావా।యెంతని నే।వేడువాడ।నెయ్యాదొనర్తున్ ।
బంతంబేలనునాతో।వింతల।పుష్పాలరామ।విధినుత।నావా॥

ఇంద్రసభ సరస।స్వల్పాపకారి।శేంచన।పొయ్యారకారి-అను యీవర్ణమట్లు.
రాగము హిందుస్తానికాపి (ఇంద్రసభ) అటతాళము.

ప॥ రార।శ్రీపండరినాథా।రక్షకిక-నాతోవాదా॥

అ॥ నేరమెంచుటా-మర్యాదా-నేనీదాసుడనూకాదా॥ రా॥ (1)

చ॥ అఖిలభు-వనాధారా-అరవింద-పత్రనేత్రా॥
యికనన్।శోధింపమేరా।ఈశ్వరా నే-తాళలేరా॥ రా॥ (2)

దాససుల-భుడవని।దోసిలొగ్గి వేడితినీ।
శ్రీశానామొఱనూ-వినీ-శీఘ్రమేరక్షు-యవనీ॥ రా॥ (3)

కామజనకా-పుష్పాల। రామదాసపరిపాలా।
యేమిసేతునూ-యీవేళా।యెట్లోర్తూ।యికనే తాళా॥ రా॥(4)

శా॥ వాదావిఠ్ఠల। నామొఱ।ల్చెవులకున్।వైరంబుగాదో చెపో।
భేదంబెంచుట నీతిగాదు।వినుమా।భీమప్రభాపుండవై ।
శ్రీదేవిన్గని।చెప్పుకొంచమనగా। జేరంగరా-దామయున్ ।
బోదోకర్మములన్ని యు।న్నినుగన।పుష్పాలరామప్రభో॥

శా॥ రారాయీసమయంబునన్ విఠలనీ।రాకన్ని రీక్షించుచున్ ।
యేరా।యెంతనిబిల్తునీకు।చెవుడా।యేకాంతబోధించెరా।
చేరన్రా।కటుమ్మాని త్వైవిఘుమునీ। చేతుల్ తగన్ బట్టుకన్ ।
బోరాడన్నినునీడ్చి।తెచ్చెదనువో।పుష్పాలరామప్రభో॥

(కీర్తన) రాగము బ్యాగ్-ఆదితాళము.

ప॥ రామ। నిన్ను సీతను। నేమముతో సేవించు।

అ॥ నోముఫలించు టెన్నడో॥ శ్రీరామ॥ (1)

చ॥ పరమపావననీదు-తిరువడిగళునాదు।

శిరమున సోకు టెన్నడో॥ శ్రీరామ॥ (2)

గరుడగమననన్ను-నరమరలేకికను।

కరుణతో। నేలు టెన్నడో॥ శ్రీరామ॥ (3)

తిరుమంజనము జేసి। తిరుమణి కాపుపుంచి।

మరచి। సేవించు। టెన్నడో॥ శ్రీరామ॥ (4)

పసిడిపుట్టము గట్టి। పలుసొమ్ములును బెట్టి।

విసరుచు జూచు టెన్నడో॥ శ్రీరామ॥ (5)

మధురాహారములను-విధిపూర్వకముగాను।

వదలకర్పించు టెన్నడో॥ శ్రీరామ॥ (6)

కమ్మని గంధము బూసి-తమ్మిమాలిక వేసి।

తమ్మల। మిప్పించు। టెన్నడో॥ శ్రీరామ॥ (7)

హరిదాసులతో గూడి-హారతు లెత్తుచు పాడి।

యానందించుట। యెన్నడో॥ శ్రీరామ॥ (5)

ధరలో పుష్పాలరామ దాసునిపై నీప్రేమ।

మరువకయుండు టెన్నడో॥ శ్రీరామ॥ (6)

కం॥ శ్రీరామాయని। సతతము। నోరాడినజాలు। నాపు। నురుదోషంబుల్
బారును। మదిదలచిన। ఘనులా రా। పుష్పాలరామ! లాలితనామా॥

శా॥ శ్రీభద్రాచల। రామదాసులును నా। శిష్టుల్ జగన్మిత్రులున్।
హే భద్రాప్రియ। యన్న బాజిపతనా। యెచ్చైన। మచ్చేంద్రనాద్।
నీపాదంబు లెవిర్థలా గతియ నేనీన ర్తి చేవాదులున్।
భూభారంబు। నివర్తి జేసుకొని రే పుష్పాలరామప్రభో॥



శ్రీ కృష్ణాయ నమః.

శ్రీకృష్ణలీలలు.

కం॥ రారాయదుకులధీరా - రారారాక్షసవిదారా ।
రారాశూరా - రారాకోరికలొసగను ।
రారాపుష్పాలరామ - రాఘవనామా ॥

(కీర్తన) రారాశుభాంగా।శీఘ్రమేచను గ్రోలంగా।అనువర్ణమట్టుగా.

(కీర్తన) దేశికతోడి - ఏకతాళము.

ప॥ రాధాకృష్ణయ్యా।నను।రక్షింపవేమయ్యా ॥

అ॥ వాదేలనయ్యా-వదాలాని।వాడన।య్యా॥ రాధా॥ (1)

చ॥ యాదవ।కులబాలా-యద్భుతగుణశీలా ।
మాధవనను వేగా-మహిలో।రక్షింపవయ్యా॥ రాధా॥ (2)

మురళీగానవినోదా-మునిజననుతపాదా ।
ముత్యాలకించివేగా-మోముజూపవేమయ్యా॥ రాధా॥ (3)

కోటిమన్మథాకారా। గోవర్ధనోద్ధారా।
హాటకాంబరనన్ను-ఆదరించవేమయ్యా॥ రాధా॥ (4)

వాసిగ। చెన్నపుర। వాసలో కేశ। యీశా।
దాసపోషకనన్నూ-దయజూడవేమయ్యా॥ రాధా॥ (5)

ధరలో పుష్పాలరామ। దాసునిపై నీప్రేమ।
నిరతముయుంచివేగా-నెనరునబ్రోవుమయ్యా॥ రాధా॥ (6)

ఆ-వె। పత్ని-యుభయమురాలు-బాలురు-మూర్ఖులు।
కలుగు-చుట్టములిల-గర్వమతులు।
ఇట్టి-కాపుకుసుఖ-మెట్టులో పుష్పాల
రామదాసవినుత-రమ్యనామా॥

(ఇంద్రసభ) శ్యామరాజ। భూపతీనమో। నమో-అనుయింద్రసభవర్ణమట్టు.

(ఇంద్రసభ).

ప॥ స్వామిశ్రీ-పాండురంగా-శాశ్వతపాహీ।

అ॥ ఏమిసేతు-యిపుడు। వరము-యిమ్ము। యీమహీ-యో-దే-వా-రా-పరమునీదేహీ॥ నాస్వామిశ్రీ॥ (1)

చ॥ రాధారు-క్మిణీనాధా-రాజీవపాదా - వేదనలా-దీర్చరాదా-వేదాంతవేద్యా। వే-సా-రి-తీ-వెడలిరా శ్రీపతీ॥ నాస్వామిశ్రీ॥ (2)

యోగిమనో-సంకాశా-యోజగధీశా సాగ్రమొక్కెద-సర్వేశా। సంకటనాశా-శ్రీ-రా-మే-శా-శీఘ్రమెరాశ్రీశా॥ నాస్వామిశ్రీ॥ (3)

సామజ-పాలా-కృపాలా-స్వామిపుష్పాలా - రామదాసుని - రక్షించను-రమ్ము-యీవేళా-రా-మా-ప్రా-భో-రాజసమేలా॥ నాస్వా॥ (4)

కం॥ పతినిం-గొల్చెడిసతులకు-అతిముదమా-నోముఫలము।
లబ్బునుపదపద్మ। గతిపతి-యందురు-పెద్దలు-
సతతము-పుష్పాలరామ-శాశ్వతనామా॥

(కీర్తన) రాగము, బ్యాగ్ ఆదితాళము.

ప॥ రాపమ్మసాగి। రమణీమణిరో జేగి॥

అ॥ గోవిందు-నింటకేగి। కోపగింతము-రేగి॥ (1)

చ॥ ఇందుముఖి-రమ్మా। యిపుడేయశోదమ్మా॥ నందనుడుజేయురిమ్మా
నాతికెరి-గింత-మమ్మా॥ రావమ్మసాగీ॥ (2)

చిన్నవాడనుచుగోలా మన్నన-సేయుటేలా గ్రన్ననయ-శోధ్రమోలా
విన్నవింపుక-మీవేళా॥ గానస్తుసాగి॥ (3)

పాలతిరో చిక్కిలాస పుష్పాల రామదాస॥ బాలగో పాలుదోస
ములనెల్ల తే-సహూరి॥ గానస్తుసాగి॥ (4)

కం॥ పతియేశైవంబనిదే। పతిగొల్చినా। యామిద్దాజ్ఞ। సకల భువనముల్।
బ్రతుకగను-వానగురియుగ క్షితిని-బుష్పాలరామ। చింతితనామా॥

(కీర్తన) రాగము - సురట రూపకతాళము.

ప॥ గోపిదేవస్తా-నినావస్తా గోపిదేవస్తా॥

అ॥ నీపాపని చే-శ్రమూ సిగ్గహింపలే-మస్తా॥గో॥ (1)

చ॥ తనయులు-లేరని-తరుణి-యొక్కతె-మాని॥
తనమున-సుండగనీ-తగబల్కినాడు। పూని॥ గో॥ (2)

మగువనీకునుపక్క మహినిగల్గునుదొడ్డ
మగడౌదునని చెడ్డ। అగడుజేసెనీ। బిడ్డ॥గో॥ (3)

సరిగెచీరధరించి సతినిగ్రబోవగాంచి
తెరవశీరసెడలించి। తేలుగతిపించె। మించి॥ గో॥ (4)

చీరెవిడిలించివేగ సిగ్గుదోచక
పరుగుచువీధినేగా పకపక-నగే। బాగ॥ గో॥ (5)

రమణివిను పుష్పాలా రామదాసునిపాలా॥
అమరియున్న స్వామినేల అదలించవో-చాలా॥గో॥ (6)

కం॥ పాతకజనములనక్షాదర। బ్రీతిన్బ్రోచెదనని బిరుదు బట్టినటింపక।
నేతపుగదనను గావుము ఖ్యాతిగ పుష్పాలరామ కామితనామా॥

కం॥ నాతియు-తనభర్తనువెద। బ్రీతిగనమ్మిన తెఱంగు। బెడు। నిభక్తిన్
సీతాపతి నినునమ్మితి। రాదగు పుష్పాలరామ-రమ్యసునామా॥

(కీర్తన) రాగము - సహాన అటతాళము.

ప॥ ఎంతటివాడో యమ్మా-శ్రీకృష్ణుడు యెంతటివాడో యమ్మా।

అ॥ ఇంతులతో నేను బంతులాడుచుండ - యింతలో నే తెంచి-
యొంతో వింతలు జేసె॥ ఎం॥

చ॥ బాలుడని మేము-మాలిమినుండమా-పాలిండ్లనుబట్టి-ప్రక్క
కురమ్మనే॥ ఎం॥ (2)

కొమ్మరో। నేనుగా-యమ్మాయి పరుండ-కమ్మవిల్లుని కేళి - కలిసి
యేగెనుపీ॥ ఊ॥ (3

మగువరో నేనునా-మగడునిద్రింప పన్నగముపై బడవైచి అగ
డు జేసిపోయె॥ నెం॥ (4)

ధరలో పుష్పాల రామ-దాసపాల కుడు-తరుణులందరి జెఱచి-తర
లిపోయెనుపీ॥ ఊంత॥ (5)

తే- గీ॥ భర్తయే దైవమని కొల్చు-భాగ్యశాలి।
యుండు దేశంబు సిరులచే నిండివెలుగు।
బతితపావనుడావెకు బదవులిచ్చు।
రక్షకుడవీవు పుష్పాల రామనామా॥

కీ॥ సారస।సమముఖ।పరమపమా।అనువర్ణమట్టుగా.

(కీర్తన) రాగము-కమాసు-ఆదితాళము.

ప॥ ఈ నందకు।మారుని-తొందర-వినవమ్మా-యశోదమ్మా॥ ఈ-
నందకుమారుని-తొందరవినవమ్మా॥

అ॥ పిరందరుజూడమా। మందిరమునమీ-
నందనుండు శే-యుచుంచు అల్లరి॥నందకు॥ (1)

చ॥ పటుతరము।గది వ్యాభరణముతో భిల్లక మెల్లక - అటుయిటు
జూడక మామందిరమున-వెళ్లెక।పటుకు పటుకుమని తాళ
ముల్-దీసెను గుటుకు-ఘుటుకుమని-పాలుబోసేసెనూ॥(2)

పడతి యొకతె పడ-కింటితలుపుమూ-సుకొనీ-పండుకొనీ- యొ
డలెరుగకని-ద్రింపగ తా-గనుగొని పడతికిప్రక్కను పరుం
డిపోకే ముడివిప్పిమరు కేళినిగలిసెను॥ నం॥ (3)

పిల్లవానియింటికికావలి యుం - చితిమీ వెళ్ళితిమీ గొల్లభామ
లతో యమునలొజలకమాడితిమీ।గుల్లుచేసినం-తలో నీ
తనయుడు గొల్లలాడెనూ చల్లపెరుగులను॥ నం॥ (4)

ధరలోపల-పుష్పాల రామదా- సులనూ త్వరనూ పరమకృప
తో-నేలెడు పరమాత్ముని-యికనూ పొరుగు-యిరుగుయిం-
డ్లకుపోవద్దని బుద్ధి-చెప్ప వేఃముద్దియ మదిగొని॥న॥ (5)

తే- గీ॥ కడవపాలున గోమూత్రకణము వడిన।క్షీరమంతయు జెడునట్లు।
స్త్రీలనేక నేలునోములు నొకటంకు వేగజెడుచు। భువిని
పుష్పాలరామ శ్రీ- పుణ్యనామా॥

(కీర్తన) సురటి రాగము-చాపుతాళము.

ప॥ రాజాననా వినవే నీ।తనయుని।రచ్చలెల్లను గనవే

అ॥ యేజోలినాబిడ్డ। జెరుగడనిబల్కెదు - రాజ। గోపాలుని-
రాయిడిచుండాయే॥ రాజాననా॥ (1)

చ॥ కొడుకు-కోడలు-జంట-గూడినిద్రించ-నింట, నిడుదసర్పము
తుంట-బడవై చె-నిదేతంటా॥ రాజాననా॥ (2)

పణతిమా-ప్రారబ్ధము-పరగ- జెప్ప వ్యర్థము-త్రుణమాయ-
మానార్థము మీధూర్తయనర్థము॥ రాజా॥ (3)

ధరలో పుష్పాలరామ దాసహృ।ద్నిలయుని - పొరు-గిండ్ల-
పోవద్దని-పొలతి-బుద్ధి-జెప్పు-బూని॥ రాజాననా।వినవే॥ (4)

కం॥ పతితే।హరియని।వలచెడి।సతులెవ్వరో।చూడభువి।జగడములాడర।
సతులెన్ని।కోట్లో యుందురు।సతతమ।పుష్పాలరామ।సన్నుతనామా॥

సురటి రాగము (కీర్తన.) రూపకతాళము.

ప॥ ఏలాగు తాళుదుమమ్మా-యశోదమ్మా- యేలాగు- తాళుదుమమ్మా॥

అ॥ వాలాయముగ రేపల్లె- వనితల। నందరినీ- బాలుడు - చెఱచినాడు,
పరమపురుషుని కొడు॥ యేలాగు తాళుదుమమ్మా॥ (1)

చ॥ తెల్లవారగముందు-లేచి-మాపిల్లలు।గొల్లలు-చిలుకతా జూచి-గొల్ల
ల-పిల్లల - పిలచుకొనివచ్చి - ఇల్లుజొచ్చి-కొల్లలాడివెన్న-
పిల్లలకును-యిచ్చి వెళ్లిపాయనుదుకు-కొల్ల।చల్లగవినుమ॥ప॥(2)

కుండలో వెన్నసురిడగా।నీ।కొడుకూ।గండుతనము।మీరగా।
నా-మగడు।యింట।నుండని। సమయముగా।జూచియట్టె। కండ

క్రొవ్వుననా। కుండలో। వెన్న యు। పట్టినపాపకు। కుక్కి। పరుగిడి
నాకు సేడు॥ ఏ॥ (3)

యొన్నడు, యెరుగమమ్మా-యిటువంటి। పిన్నవాని। భువిలోనమ్మా-
అక్కరతో। కన్నవారికిని। ఘనమా। లేకున్నను। విన్నవారికిని। ప్రి
యమా। పన్నుగ। పుష్పాలరామ। భక్తపాలకుడమ్మ। యెన్ని సేర్పి
నాడో వీసి। యెవరెరుగుదురమ్మా॥ ఏలాగు తాళుదుమమ్మా। య
శోదమ్మా యేలాగు తాళుదుమమ్మా॥ ఏ॥ (4)

కం॥ తనమగని-దలను మెరియము। దనరంగను। నూరిజారు। గలిశెడివనితల్,
ఘనులెటుల-మెచ్చుదురుదగ। మనమున। పుష్పాలరామ-మాధవనామా॥

(కీర్తన) రాగము-సురటి-రూపకము.

ప॥ తల్లివినుయశోదా-నీ-తనయు-డుడుకెల్లనుమా॥ తల్లివినవేయశోదా॥

అ॥ కల్లగాదు రేపల్లెకాంతల। నడిగిచూడు॥ త॥ (1)

చ॥ సిన్న సందెవేళకాడ-చిన్నబిజలకంబులాడ
తిన్నగా తానాజాడ। తెలసివచ్చెనుజూడ॥ త॥ (2)

వారిజలోచనులులేచి. వారికిబోవంగజూచి
వారిజాక్షుడు వెంబడించి। వారియంబరములు దాచె॥ త॥ (3)

ధరలోపుష్పాలరామ। దాసునిసాక్షిగవినుమ
పరమపురుషబసులికమా। పట్లజరగనీకుమమ్మా॥ త॥. (4)

కం॥ తలవోవు, జారపవితల। గలసినమతి, మానధనము, ఘుడియకు। దగ్గుణ
కులహీనుడౌట। దప్పదు, యిలలో, బుష్పాలరామ। యీప్సితనామా॥

(కీర్తన) సురటిరాగము-ఆటతాళము-చాపు.

ప॥ వినవేయశోదమ్మా వీని నడతలు వినవే యశోదమ్మా॥

అ॥ వినవేకృష్ణుడుబహు, వింతలవాడూ, కనుగొను। నను నేడూ
కౌగలించుకొన్నాడూ॥ వినవే॥ (1)

చ॥ నిన్న రేత్రి, వేళవచ్చి, కన్న గానివల్లె, తిన్నగ, మా, యిల్లు
జొచ్చి, వూరిలోగల, పిన్నవాండ్రనువెంటదెచ్చి, వారికెల్ల,

(కీర్తన) జంజూటిరాగము-ఆది.

ప॥ ఏమమ్మా-యశోదమ్మా-స్వామియెనుగిజె-ప్పదవినుమా॥ ఏ॥

అ॥ రట్టుజేసీమమ్ము-పట్టిద్రోసీఃమా-పుట్టిపాలెల్ల-కొల్ల - బెట్టేఓసీ॥　(1)

చ॥ పారివచ్చిమా। పడకజొచ్చి - ప్రేమ-మీరమమ్ము - గూడె-మరులు-హెచ్చి॥　(2)

తరుణులందరు - దధి - తేటువగనూ-వచ్చి-స్తనద్వయముల బట్టె - ననువుగ్గనూ॥ ఏ॥　(3)

ధరణి-పుష్పాలరామ-దాసపోషుని-నేల-ఏండింపకనున్నావమ్మా-దధిచోరునీ॥ఏ॥　(4)

ఆ-వె। పతివ్రతనోటితో పక్కమనితిట్టినా।
ఫాలనేత్రుడైన - బాధపడును ।
క్షితినియట్టిస్త్రీల - జూడము ।
పుష్పాల-రామ సుజన-వినుత-రమ్యనామా ॥

(కీర్తన) ంగము-జంజూటి-ఆది.

ప॥ వినవేయ-శోదా-వివరింతునా-సాదా॥ వి॥

అ॥ తనయుని-సాటీయిక-ధరలేదన్నావు-గనుక ॥ విన॥　(1)

చ॥ నిన్నరేపగడవచ్చి-తిన్నగమా యిల్లుజొచ్చి
కన్నబాలుర-బిలచీ-వెన్నపంచి-పెట్టె-వలచీ॥ విన॥　(2)

చిందెడు-పాలుగాచి-మందసములోన-నుంచజూచి
కిందుడద్రిత్రాగిలేచి-యెందుబోయెనో-తలచి॥ విన॥　(3)

ధరలోపు-ష్పాలరామ-దాస-వినుతునమ్మా
పరులగుమా-యిండ్లకుమీ-బాలునంప-బోకుమా॥వినవే॥(4)

కం॥ ఎందుకు-పంతమునాపై-సుందరముఖ।కమలమిపుడు-జూపుము - కరుణా । వందనములు-నేసెదసుర-వందిత । పుష్పాలరామ - వైభవనామా ॥

కీ॥ మందగమనలారా-రారే-బృందావనమునకూ అను యీవర్ణమట్టు.

ముఖారిరాగము-(కీర్తన)-ఆది.

ప॥ యెంతటి-వాడవురా-నీవిప్పు-డేమంటివి-అవురా-యింతదుడుకుమాటలు-బల్కెదునీ-కిది-ధర్మ-మటరా॥యెంతటివాడారా॥　(1)

అ॥ వొంటరినై-యదిరిగీ-పురుషులు-యింటలేని దెరిగీ-కొంటెతనంబులు
జేశెదవేరా-కోమలులనుమరిగీ॥ యెంతటి-వాడవురా॥ (2)

చ॥ తొలగిన-దాననురా-నన్ను-తొందర పెట్టకురా-పలుమారుననిను-
బ్రతిమాలెదనూ-పారియికనుపోరా॥ యెం॥ (3)

తొలగుటది-యేమే-జెపుమా-తోయజాక్షీదినమే-నళినాక్షీనీవు-
బొంకులు-బొంకెదు-నాతీగూడుదమే॥ యెం॥ (4)

పురుషోత్తను-వినుమా-యిదీ-పురుషులడుగ-ఘనమా-కరుణాకర-
మగడొచ్చును-మ్రొక్కెద-కంజలోచన-పొమ్మా॥ యెం॥ (5)

వచ్చిన-భయమేమే-నీకీ-పిచ్చితనమదేమే-ముచ్చుతనములను-విడిచి
యునాతో-ముచ్చటాడవేమే॥ యెం॥ (6)

యెన్ని నేర్చినావూ-నీవూ-చిన్న వాడుకావూ-కొన్న మగనివలె-కొ
నసాగింపను-కోరివచ్చినావూ॥ యెం॥ (7)

ధరలో-పుష్పాల-రామ-దాసులపరిపాలా-పరవనితల చెయ్-పట్ట
దలంచుట-పాడియె-గోపాలా॥ యెంతటి-వాడవురా॥ (8)

ఆ-వె॥ పాలునీరువలెను బరగగూ-డుంచెను।
యాలు-మొగలు భాగ్య-శాలులిలను।
గాపురంబునదియె - ఘనమగు-బుష్పాల।
రామరఘుకులాబ్ధి రమ్యసోమా॥

మాంజిరాగము(కీర్తన)అటతాళచాపు.

ప॥ ముద్దుకృష్ణా-విన్నా-వటరా-బుద్ధిగల్గి-యుండవేరా
అ॥ ముద్దియలం-దరు-గూడినీ-సుద్దులుదె-ల్పెదరే-పూనీ॥ ముద్దు॥ (1)

చ॥ అమ్మరో-వినవే-నేను-ఆడెదువా-క్యములను-కొమ్మలు-
దూరుపెల్లను-నమ్మదగదునీ-యుల్లముననుఇఅమ్మరో॥ (2)

